APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | బుధవారం | 04 - 06- 2025 | సంపుటి : 15 | సంచిక : 299 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



తాపీమేస్త్రీకి 20 ఏళ్ల జైలు 2 లో..



రెండురోజులు తేలికపాటి వర్షాలు 2 లో..

# అమెరికాలో ఇబ్బంది పడితే చెప్పండి



- వారికి బిఆర్ఎస్ అండగా నిలుస్తుంది
- అవసరమైన పక్షంలో న్యాయసహాయం కూడా అందిస్తాం
- అమెరికా చట్టాలకనుగుణంగా నడుచుకోవాల్సిందే
- మంచి మార్పు దిశగా విద్యార్థులు కృషి చేయాలి
- డాలస్ పర్యటనలో విద్యార్థులతో కెటిఆర్

**హైదరాబాద్- నీలగిరివార్త :** అమెరికాలో వివిధ కారణాలతో ఇబ్బందులు పడే భారతీయ విద్యార్థులకు అండగా నిలబడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నో ఆశలతో ఉన్నత విద్య కోసం వచ్చిన విద్యార్థులు, అవగాహన లేక ఏమైనా తప్పు చేస్తే వారికి అవసరమైన న్యాయసహాయం అందించేందుకు బీఆర్ఎస్ అమెరికా విభాగం తరపున ప్రయత్నం చేస్తామని తెలిపారు. అమెరికా వచ్చిన విద్యార్థులు ఏదైనా కారణంతో తిరిగి వస్తే అతనితోపాటు వారి కుటుంబం ఎంతో ఆవేదనకు గురవుతుంద న్నారు చెప్పారు. అందుకే విద్యార్థులకు అండగా నిలబడేందుకు నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. అయితే విద్యార్థులు కూడా అమెరికా చట్టాలను, అక్కడి సమాజంలో వస్తున్న మార్పులను అర్థం చేసుకొని మసులుకోవాలని సూచించారు. స్థానిక చట్టాలతో పాటు- ఇక్కడి పరిస్థితులను ప్రతీ ఒక్క విద్యార్థి అవగాహన చేసుకోవాలన్నారు. అమెరికాలోని డాలస్ పర్యటనలో ఉన్న కేటీఆర్.. యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ డల్లాస్‌లో చదువుకుంటున్న విద్యార్థులతో మాట్లాడారు. వర్సిటీ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు

మిగతా 2వ పేజీలో..

# రైతులకు రక్షణగా భూభారతి

- రైతులను దగా చేసిన ధరణి పోర్టల్
- అత్యంత పారదర్శకంగా భూభారతి
- కొత్త చట్టాలపై అవగాహన సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి

**ఖమ్మం- నీలగిరివార్త :** రైతులకు ఎంతో ఉపయోగపడేలా 'భూభారతి' చట్టాన్ని జాగ్రత్తగా రూపకల్పన చేశామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ రైతులకు మేలు చేసేలా చట్టాలు రూపొందించిందని, గత బిఆర్ఎస్ మాత్రం రైతులను దగ చేసే చట్టాలను తెచ్చిందన్నారు. అందుకు ధరణి పోర్టలే నిదర్శనమన్నారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమాడులో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా భూభారతి చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. కొత్త చట్టాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావం జూన్ 2 రోజున భూ భారతి

మిగతా 2వ పేజీలో..



ఆధార్‌కార్డు లాగే భూధార్ 2 లో..



# తెలంగాణ నేతన్నకు భరోసా పథకం

- రూ. 48.00 కోట్లు కేటాయింపు
- మంత్రి తుమ్మల వెల్లడి

**హైదరాబాద్- నీలగిరివార్త :** నేత కార్మికుల సంక్షేమానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన తెలంగాణ చేనేత అభయహస్తంలో భాగంగా తెలంగాణ నేతన్నకు భరోసా పథకానికి సంబంధించిన మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పేర్కొన్నారు. ఇందుకోసం బడ్జెట్ రూ.48.00కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు.ఈ పథకం ద్వారా జియో ట్యాగ్ చేయబడిన మగ్గాలపై పనిచేస్తున్న కార్మికులకు,అనుబంధ కార్మికులకు వేతన ప్రోత్సాహకం కింద గరిష్టంగా సంవత్సరానికి నేత కార్మికులకు రూ. 18,000 , అనుబంధ కార్మికులకు రూ. 6,000 అందించడం జరుగుతుందన్నారు. దీంతో దాదాపు 40,000 మంది చేనేత

మిగతా 2వ పేజీలో..

# బనకచర్ల ప్రాజెక్టును ఒప్పుకోం!

- దీనిపై ఇప్పటికే కేంద్రానికి ఫిర్యాదు చేశాం
- తెలంగాణ ప్రయోజనాలకు ఇది వ్యతిరేకం
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్- నీలగిరివార్త :** గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టను వ్యతిరేకిస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అందులోభాగంగా ఈ ప్రాజెక్టను అడ్డుకునేందుకు తాము ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని అన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు ఇది భంగం కలిగిస్తుందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ దృష్టికి తీసుకు వెళ్లి.. మాట్లాడామన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మించ కుండా అడ్డుకోవాలని ఆయన్ని కోరామని చెప్పారు. అలాగే ఈ ప్రాజెక్టకు సంబంధించిన అభ్యంతరాలపై ఇప్పటికే కేంద్రానికి తెలియజేశామన్నారు. ఆ క్రమంలో గోదా వరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, కేంద్ర జల్‌శక్తి మంత్రికి లేఖలు రాసినట్లు మంత్రి వివరించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి ఇంకా ఎలాంటి ప్రయత్నాలు చేయాలో అవన్నీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గోదావరి నదికి వరద పోటెత్తే క్రమంలో నీరు సముద్రం పాలవుతుంది. ఈ నేపథ్యంలో

మిగతా 2వ పేజీలో..

# తెలంగాణ బీజేపీలో ముదురుతున్న విభేదాలు

- బీజేపీలో నివురుగప్పిన నిప్పులా కొనసాగుతున్న వర్గ పోరు
- ఎవరికివారే యమునా తీరే! చందంగా వ్యవహరిస్తున్న నాయకులు
- ఓట్ల శాతం పెరిగినా నేతల మధ్య మాత్రం ఐక్యత లేని పరిస్థితి
- కిషన్‌రెడ్డికి పార్టీలో కొందరు నేతలకు అస్సలు పడటం లేదనే చర్చ
- బీజేపీ వర్క్ షాపుకు ఏడుగురు ఎమ్మెల్యేలు,నల్గురు ఎంపీలడుమ్మా!
- వర్క్‌షాప్‌నులైట్ గా తీసుకునే నేతల పట్ల కిషన్ రెడ్డి అసహనం



**చెన్నూరి అన్వేషి, (ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త) :** ఎన్నికల సమయంలో సెల్ఫ్‌గోల్ వేసుకోవడంతో కేవలం 8సీట్లకే పరిమితం అయ్యింది. ఆ తర్వాత జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో మాత్రం పుంజుకుని ఏకంగా 8 ఎంపీ సీట్లను గెలుచుకుంది.ఐతే గతంలో కంటే ఆ పార్టీకి ఓట్ల శాతం గణనీయంగా పెగిరింది. కానీ నేతల మధ్య మాత్రం ఐక్యత లేదని అనేకసార్లు ఋజువు అయింది. తాజాగా తెలంగాణ బీజేపీలో నివురుగప్పిన నిప్పులా ఉన్న వర్గ పోరు మరోసారి బయటపడింది. తాజాగా హైదరాబాద్ కమలం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి అధ్యక్షతన బీజేపీ వర్క్ షాపును నిర్వహించారు. ఈ మీటింగ్‌కు సొంత పార్టీకి చెందిన ఏడుగురు ఎమ్మెల్యేలు, నలుగురు ఎంపీలు డుమ్మా కొట్టడం చర్చనీయాంశంగా మారింది. దీనికి కారణం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి పార్టీలో కొందరు నేతలకు అస్సలు పడటం లేదనేది సమాచారం. తెలంగాణలో 2028 లక్ష్యంగా కమలం పార్టీ మిషన్ నడుపుతోంది. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో ఎలాగైనా అధికారంలోకి రావాలని లెక్కలు వేసుకుంటోంది. అందుకే కొద్ది రోజులుగా రాష్ట్రంలోని ఎంపీలు, ఎమ్మెల్యేలతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తోంది. కానీ బీజేపీ వర్క్‌షాప్‌ను నేతలు లైట్ తీసుకుంటున్నట్టు తాజాగా జరిగిన సమావేశంలో స్పష్టమైంది. ఇక బీజేపీ ఆఫీసులో వర్క్ షాపుకు సంబంధించిన హాజరు కావాలంటూ ముందుగానే సమాచారం పంపినా నేతలు వాటికి కొంతమంది నాయకులు బేఖాతరు చేశారు.

### ఆ మీటింగ్ కు వస్తే ఏంటి?

రాకపోతే ఏంటి? అన్న చందంగా వ్యవహరించినట్టు తెలుస్తోంది. మెజార్టీ ప్రజా ప్రతినిధులు కిషన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన వర్క్ షాపుకు హాజరుకాకపోవడంతో పార్టీలో లుకలుకలు బయటపడ్డాయనేది ప్రచారం జరుగుతోంది.అయితే పార్టీలో ఎటువంటి విభేదాలు లేవనే సంకేతాలిస్తున్నప్పటికీ.. కిషన్‌రెడ్డి సారథ్యంలో

మిగతా 2వ పేజీలో..



# నేడు జాగృతి ధర్నా

- కెసిఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు
- వ్యతిరేకంగా నిరసనకు కవితక్క పిలుపు

**హైదరాబాద్- నీలగిరివార్త :** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ నోటీసులు ఇచ్చినందుకు నిరసనగా తెలంగాణ జాగృతి భారీ ధర్నాకు పిలుపునిచ్చింది. జూన్ 4న బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ మహా ధర్నా ఇందిరా పార్క్ వద్ద జరగనుంది. ఈ ధర్నాను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్వయంగా నేతృత్వం వహించనున్నారు. కేంద్ర సంస్థలు కేసీఆర్‌పై టార్గెట్ చేసినట్లు ఆరోపిస్తూ, ఇది రాజకీయ కుట్రగా అభివర్ణిస్తూ జాగృతి నిరసన కార్యక్రమాన్ని చేపట్టనుంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు సంబంధించి కేసీఆర్‌కు నోటీసులు రావడం, దానిపై తెలంగాణ భవనుల నుండి కార్యకర్తల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఈ ధర్నా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రభుత్వ వ్యవస్థలను

మిగతా 2వ పేజీలో..



## 'జై తెలంగాణ' ఎవరికీ పేటెంట్ కాదు 2 లో..

- పార్టీ నినాదం కాదు.. తెలంగాణ ప్రజలందరి నినాదం
- ఎమ్మెల్సీ కవిత ప్రశ్నలపై స్పందించిన మంత్రి దుద్దిళ్ల




## రేపు తెలంగాణ కేబినేట్ భేటీ 2 లో..



## తెల్ల రేషన్ కార్డుదారులకు షాక్! 2 లో..


- వారందరి కార్డులు గోవిందా!
- చెక్ పెట్టే పనిలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు
- ఆరు నెలలుగా రేషన్ తీసుకోనివారిపై విచారణ
- నకిలీ రేషన్ కార్డులన్నిటినీ రద్దు చేయాలని నిర్ణయం



## వరంగల్‌లో కరోనా కలకలం 2 లో..

# రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం

- కూటమి ప్రభుత్వాన్ని త్వరగా సాగనంపాలి
- నడిరోడ్డులో యువకులపై థర్డ్ డిగ్రీ ప్రయోగం
- చంద్రబాబు రాకతో సంక్షేమం ఆగిపోయింది
- రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రం అదుపు తప్పింది
- రాష్ట్రవ్యాప్తంగా వెన్నుపోటు దినోత్సవంలో నిరసించండి
- తెనాలి పర్యటనలో వైసిపి అధినేత జగన్ విమర్శలు



**గుంటూరు :** కూటమి పాలనలో రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని, లా అండ్ ఆర్డర్ అదుపు తప్పిందని.. ఇలాంటి ప్రభుత్వం కొనసాగడం ఎంతమాత్రం మంచిది కాదని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం తెనాలిలో పర్యటించిన ఆయన.. నడిరోడ్డులో యువకులపై పోలీసుల థర్డ్ డిగ్రీ దాష్టికాన్ని ఖండిస్తూ మీడియాతో మాట్లాడారు. మా హయాంలో ప్రతీ వర్గానికి సంక్షేమం అందింది. కానీ, చంద్రబాబు ప్రభుత్వంలో ప్రతి వ్యవస్థ నీరుగారింది. ఫీజురీయింబర్స్‌మెంట్ కింద 3,600 కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. విద్యారంగం పూర్తిగా నాశనమైంది. వైద్యరంగం దివాళా తీసింది. రైతు భరోసా లేదు. ఉచిత పంటల బీమా, ఈ-క్రాప్ లేదు. ఇలాంటి ప్రభుత్వం కొనసాగడం ఏమాత్రం మంచిది కాదు. ఎంత త్వరగా సాగనంపితే ప్రజలకు అంత మేలు. రేపు రాష్ట్రవ్యాప్తంగా వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నాం. ప్రతీ ఒక్కరూ ఈ నిరసనల్లో పాల్గొనాలని జగన్ పిలుపు ఇచ్చారు. రెడ్ బుక్ రాజ్యాంగంతో రాష్ట్రం అదుపు తప్పిందని.. పోలీస్ వ్యవస్థ దిగజారిపోయిందని జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. పోలీసుల చేతిలో హింసకు గురైన యువకుల కుటుంబాలను పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగంతో చంద్రబాబు పోలీస్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారు. ప్రశ్నించే గొంతులను అణగ

మిగతా 2వ పేజీలో..

# మిస్ వరల్డ్ పోటీలపై దుష్ప్రచారం

- హరీష్ వ్యాఖ్యలను ఖండించిన మంత్రి జూపల్లి

**హైదరాబాద్ :** మిస్ వరల్డ్ పోటీలకు చాలా దేశాలతో పోటీపడి హైదరాబాద్ అవకాశం దక్కించుకుందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. దీనిపై బిఆర్ఎస్ దుష్ప్రచారం చేయడం దారుణమని అన్నారు. ఈ పోటీలతో తెలంగాణలోని పర్యాటక ప్రాంతాలు, హస్తకళల గొప్పతనం ప్రపంచానికి తెలిసిందని చెప్పారు. హైదరాబాద్‌లో

మిగతా 2వ పేజీలో..



# బీజేపీ వదిలిన బాణం కవిత

- కాంగ్రెస్ సీనియర్ నేత మధుయాష్కీ
- మంగళవారం మీడియాతో చిట్ చాట్‌లో పాల్గొన్న మాజీ ఎంపీ
- దోచుకున్న సొమ్మును దాచుకోడానికే జాగృతి బలోపేతం అంటున్నారు
- కవితను చేర్చుకునేంత దరిద్రం కాంగ్రెస్ పార్టీకి పట్టలేదు



**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త) :** ఎమ్మెల్సీ కవిత బీజేపీ వదిలిన బాణమని, బతుకమ్మ పేరుతో బతుకు నేర్చారని మాజీ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత మధుయాష్కీ గౌడ్ అన్నారు. ఇవాళ ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. బీజేపీ డైరెక్షన్ మేరకే కవిత పనిచేస్తున్నారని, ఇక్కడ బీఆర్ఎస్ వీక్ అయితే బీజేపీ బలపడుతుందన్నారు. అదే కోణంలో లేఖ అంశం తెరమీదకు తెచ్చారని చెప్పారు. కవిత ఎంపీగా ఉన్నప్పుడు మోదీతో సెల్ఫీలు దిగారని గుర్తుచేశారు. బీజేపీ వ్యూహ రచనలో భాగంగానే కవిత ఇలా మాట్లాడుతున్నారన్నారు. జాగృతి పేరుతో దోచుకున్న సొమ్ముని దాచుకోవడానికే జాగృతి బలోపేతం చేస్తా అంటున్నారన్నారు. కేసీ ఆర్ జాతిపిత కాదు తెలంగాణ పిశాచి అని విమర్శించారు. కవితను చేర్చుకునేంత దరిద్రం కాంగ్రెస్ పార్టీకి పట్టలేదని అన్నారు. ఆమె నిజామాబాద్ జిల్లాల్లో జీఎస్టీ స్కాంలకు పాల్పడ్డారని ఆరోపించారు. రూ. 800 కోట్ల కుంభకోణం జరిగిందన్నారు. అవినీతిని కప్పి పుచ్చుకునేందుకే డ్రామా ఆడుతున్నారని అన్నారు. జాగృతి ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్ మెంట్ పేరుతో ట్రైనింగ్ ఇవ్వకుండా నిధులు దోచేశారని ఆరోపించారు. జాగృతి ఓ అవినీతి సంస్థ అని అన్నారు. కవితకు కేసీఆర్ జాతిపిత కావచ్చనని, తెలంగాణకు ఆయన పిశాచి అని అన్నారు. కవిత చిన్న లేడీ మాఫియా డాన్ అని ఆరోపించారు. ఆమె చేయని వ్యాపారాలు లేవన్నారు. చేయని స్కాంలు లేవని అన్నారు. బ్యూటీ పార్లర్ నడుపుతున్న కవితకు కోట్ల విలువ చేసే బిల్డింగ్స్ బంజారా హిల్స్ లో ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు. బంజారా హిల్స్ లో ఆమెకు రూ. 2 వేల కోట్ల విలువ చేసే ఆస్తులు న్నాయని అన్నారు. చెట్ల పేరుతో సంతోష్ కోట్ల రూపాయల స్కాం చేశారని అన్నారు. ఆయన ఇప్పుడెందుకు

మిగతా 2వ పేజీలో..

# 'జై తెలంగాణ' ఎవరికీ పేటెంట్ కాదు

- పార్టీ నినాదం కాదు.. తెలంగాణ ప్రజలందరి నినాదం
- ఎమ్మెల్సీ కవిత ప్రశ్నలపై స్పందించిన మంత్రి దుద్దిళ్ల

**ప్రత్యేక ప్రతినిధి- నీలగిరి వార్త :** జై తెలంగాణ నినాదం ప్రస్తుతం రాష్ట్రంలో హాట్ టాపిక్ అయ్యింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జై తెలంగాణ అనే నినాదం ఎందుకు చేయరని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. గతంలోనూ చాలా మంది నేతలు ముఖ్యమంత్రి జై తెలంగాణ అని నినదించకపోవడం పై అభ్యంతరాలు వ్యక్తం చేశారు. కాగా తాజాగా ఇదే విషయంపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. జై తెలంగాణ అనే నినాదం ఎవరికీ పేటెంట్ కాదని పేర్కొన్నారు. ఒక పార్టీకి సంబంధించిన నినాదం ఏమీ కాదన్నారు. తెలంగాణ ప్రజలందరిదీ ఈ నినాదం అని తెలిపారు. కాళేశ్వరం కమిషన్ అనేది స్వతంత్ర సంస్థ అని దర్యాప్తులో భాగంగా కేసీఆర్ కు నోటీసులు ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ అంశాన్ని కవిత రాజకీయం చేయడం సరికాదన్నారు. గతంలో తాము చెప్పిన విషయాన్నే తాజాగా కవిత ప్రస్తావించారని గుర్తు చేశారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని కాంగ్రెస్ పార్టీ తరఫున అనేక సందర్భాల్లో చెప్పిందని శ్రీధర్ బాబు గుర్తుకు తెచ్చారు. ఇప్పుడూ కవిత అదే విషయం చెప్పిందన్నారు.

# రేపు తెలంగాణ కేబినేట్ భేటీ

పలు కీలక అంశలపై చర్చించే అవకాశం

**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణ ప్రభుత్వం కీలక అభివృద్ధి, పరిపాలనా అంశాలపై చర్చించేందుకు జూన్ 5న కేబినెట్ సమావేశం నిర్వహించనుంది. మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలకు వేదిక కానుంది. ఈ సమావేశంలో పలు ముఖ్య అంశాలపై చర్చ జరగనుంది. ముఖ్యంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ ఇచ్చిన నివేదికపై ఈ సమావేశంలో విశ్లేషణ జరగనుంది. పాత పింఛన్ విధానం, ప్రమోషన్లు, బదిలీలు, ఖాళీల భర్తీ తదితర అంశాలపై తీసుకునే నిర్ణయాల కోసం ఇది కీలకంగా మారింది. వివాదాస్పదంగా మారిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇటీవల నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, విజిలెన్స్ విభాగాలు సమర్పించిన నివేదికలపై కేబినెట్‌లో చర్చించనున్నారు.

# వరంగల్‌లో కరోనా కలకలం

**వరంగల్- నీలగిరివార్త :** వరంగల్ జిల్లాలో కరోనా కలకలం సృష్టిస్తోంది. వరంగల్‌లో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఆరుగురుకి కరోనా పాజిటివ్ వచ్చినట్లు తెలుస్తోంది. తీవ్రమైన దగ్గు, జ్వరం, జలుబు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగడంతో కరోనా నిర్ధారణ పరీక్ష చేయగా పాజిటివ్ వచ్చినట్లు తెలుస్తోంది. దీంతో వరంగల్ ప్రజలు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని నెటిజన్లు కోరుతున్నారు.

# తెల్ల రేషన్ కార్డుదారులకు షాక్!

- వారందరి కార్డులు గోవిందా!
- చెక్ పెట్టే పనిలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు
- ఆరు నెలలుగా రేషన్ తీసుకోనివారిపై విచారణ
- నకిలీ రేషన్ కార్డులన్నిటినీ రద్దు చేయాలని నిర్ణయం

**ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త:** తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డులు ఉన్న కొందరికి సర్కార్ షాక్ ఇవ్వడానికి రెడీ అవుతోంది. రాష్ట్రంలో దారిద్ర రేఖకు దిగువన ఉన్నవారికి తెల్ల రేషన్ కార్డులు ఇచ్చి వారికి నిత్య అవసరాలను కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న విషయం తెలిసిందే. ఐతే చాలామంది దారిద్ర రేఖకు దిగువన లేకపోయినప్పటికీ తెల్ల రేషన్ కార్డులు తీసుకుని రేషన్ కార్డుల ద్వారా లబ్ధి పొందడానికి, ప్రభుత్వ పథకాలను పొందడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అటువంటి వారికి చెక్ పెట్టడానికి ప్రభుత్వం రెడీ అవుతుంది. గత ఆరు నెలలుగా రేషన్ కార్డులు ఉన్నప్పటికీ రేషన్ తీసుకోని వారిని గుర్తించి వారి రేషన్ కార్డులను రద్దు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడంతో తెలంగాణ ప్రభుత్వం ఈ దిశలో నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

**ఆరు నెలలుగా రేషన్ తీసుకోని వారిపై విచారణ**

ఆరు నెలల కంటే ఎక్కువ కాలం రేషన్ కార్డులు ఉన్నప్పటికీ రేషన్ తీసుకోని కార్డుదారులు తెలంగాణ వ్యాప్తంగా లక్ష యాభై తొమ్మిది వేల మంది ఉన్నట్టు గుర్తించిన అధికారులు, ఇక ఈ కార్డు దారులను విచారణ చేయనున్నట్టు సమాచారం. ఈ విచారణలో వీరు అనర్హులు అని తేలితే కార్డులు రద్దు చేయాలని కేంద్రం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది . అయితే ఇప్పటికే 80% కార్డులపై అధికారులు విచారణ చేసినట్టు సమాచారం. ఇప్పటివరకు 30 శాతం అనర్హులుగా తేలినట్టు తెలుస్తుంది. మొత్తం కార్డుదారులలో చాలామంది ఆరు నెలలకు పైగా రేషన్ తీసుకోకపోగా మరికొంతమంది నకిలీ ధృవీకరణ పత్రాలను సమర్పించి రేషన్‌కార్డులు పొందినవారు ఉన్నారని సమాచారం. ఏది ఏమైనా పూర్తిగా వీరి పైన విచారణ జరిపి నకిలీ రేషన్ కార్డులన్నిటినీ రద్దు చేయాలని నిర్ణయించినట్టు తెలుస్తుంది. ఏది ఏమైనా నకిలీ రేషన్ కార్డు దారుల కార్డులను తొలగించి నిజమైన లబ్దిదారులకు లబ్ది జరిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు. రేషన్ షాపుల వద్ద నిత్యావసరాలకు పడిగాపులు పడే సామాన్య ప్రజలు తమా వంటి వారి గోడు పట్టించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# రెండురోజులు తేలికపాటి వర్షాలు

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

**హైదరాబాద్ :** తెలంగాణలో రాగల రెండురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉందని.. గంటకు 30 నుంచి 40కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. బుధవారం భూపాలపల్లి,ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కొనసాగే అవకాశాలున్నాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

# నేడు జాగృతి ధర్నా

మొదటి పేజీ తరువాయి

దుర్వినియోగం చేస్తూ మాజీ సీఎం ప్రతిష్టను దెబ్బతీయాలని జరుగుతున్న చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జాగృతి ఈ నిరసన చేపడుతోందని కవిత పేర్కొన్నారు. ఈ మహాధర్నాలో జాగృతి కార్యకర్తలు, తెలంగాణ సంస్కృతి సంఘాల ప్రతినిధులు, నాయకులు భారీగా పాల్గొనే అవకాశం ఉంది. అధికార సంస్థల నిర్ణయాలను ప్రశ్నించే స్థాయిలో ఇది కీలక కార్యక్రమంగా మారనుంది.

# తెలంగాణ నేతన్నకు భరోసా పథకం

మొదటి పేజీ తరువాయి

మరియు అనుబంధ కార్మికులు లబ్ధి పొందుతారని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేకాకుండా చేనేత కార్మికులు తయారుచేసిన వస్త్రాలకు ప్రత్యేకంగా తయారుచేయబడిన యూనిక్ లోగోను జతచేయడం జరుగుతుందని, తద్వారా చేనేత ఉత్పత్తుల నాణ్యత ప్రమాణాలను మరియు నేత కార్మికుని వివరాలను వినియోగదారులు తెలుసుకోవచ్చు. దీంతో తెలంగాణ చేనేత ఉత్పత్తులకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్ పెరిగే అవకాశాలు ఏర్పడతాయని మంత్రిగారు తెలియజేశారు. ఈ పథకం నేత మరియు అనుబంధ కార్మికులందరికీ వర్తిస్తుంది. 18 సంవత్సరాలు నిండి జియో ట్యాగ్ చేయబడిన మరమగ్గాలపై పనిచేసే కార్మికులు మరియు ప్రీలూమ్, ప్రిపరేటరి పనులైన డైయింగ్, -టైయింగ్, డిజైనింగ్, వార్పింగ్, వైండింగ్, సైజింగ్ మొదలైన అనుబంధ పనులు చేసే కార్మికులు, చేనేత వృత్తి ద్వారా వారి వార్షిక ఆదాయంలో కనీసం 50 శాతం పొందుతున్నవారు అర్హులు. ఈ పథకం కింద జియో ట్యాగ్ చేయబడిన మగ్గాల ద్వారా వార్పులలో కనీసం 50 శాతం కంటే ఎక్కువ పూర్తి చేసిన నేత మరియు అనుబంధ కార్మికులకు నేరుగా లబ్ధిదారుని బ్యాంకు ఖాతాలోకి వేతన ప్రోత్సాహకం కింద సంవత్సరానికి రెండు విడతలుగా ఏప్రిల్ నుండి సెప్టెంబర్ మరియు అక్టోబర్ నుండి మార్చి నేత కార్మికునికి రూ. 9,000, అనుబంధ కార్మికునికి రూ. 3,000 జమ చేయడం జరుగుతుంది. అయితే మొదటి విడతలో 50 శాతం వార్పులు పూర్తి చేయని వారు, రెండో విడతలో పూర్తి చేసినట్లతే మొత్తం ప్రోత్సాహకం సంవత్సరాంతంలో చేనేత మరియు అనుబంధ కార్మికులకు అందించబడుతుందని మంత్రి తెలిపారు.

# ఆధార్‌కార్డు లాగే భూధార్

- భూధార్ నంబర్ కొట్టగానే అన్ని వివరాలు వెల్లడి
- సర్వేయర్లను నియమించి భూముల సర్వే
- గత పదేళ్లపాటురైతులు నాని ఇబ్బందులుపడ్డారు
- ఎర్రుపాలెం రెవెన్యూ సదస్సులో మంత్రి తుమ్మల



**ఖమ్మం- నీలగిరివార్త :** మనుషులకు ఆధార్ కార్డు లాగే భూములకు త్వరలో భూధార్ తీసుకువస్తాం అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భూభారతి చట్టం తీసుకొచ్చామని అన్నారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం సదస్సుకు మంత్రులు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా తుమ్మల సదస్సులో మాట్లాడుతూ.. కంప్యూటర్‌లో భూధార్ నంబర్ కొట్టగానే అన్నివివరాలు వస్తాయని, లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించి భూములను సర్వే చేయిస్తామని చెప్పారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి 3500 మంది రెవెన్యూ అధికారులను నిమమిస్తున్నామని, రెవెన్యూ అధికారులు గ్రామాల్లోనే రైతుల సమస్యలను పరిష్కరిస్తారని పేర్కొన్నారు. భూమి సమస్యలకు పరిష్కారాలు అభించక పదేళ్లపాటు రైతులు ఇబ్బంది పడ్డారని తుమ్మల నాగేశ్వరరావు మండిపడ్డారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని, గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న రైతుబంధు రూ. 7600 కోట్లు- చెల్లించామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పచ్చిరొట్ట విత్తనాల సబ్సిడీ ఇచ్చే స్థితిలో కూడా లేని పరిస్థితి నుంచి, ఇప్పుడు రైతులకు అన్ని వనరులు అందిస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వలేదని, అధికారులను అక్కడికే వెళ్లొద్దని ఆదేశించారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నష్టపోయిన రైతులకు నేరుగా పరిహారాలు అందించామని చెప్పారు.వ్యవసాయ యాంత్రికీకరణ, పంటల భీమా, డ్రిప్ ఇరిగేషన్ వంటి పథకాలకు రాష్ట్ర వాటా విడుదల చేయకుండా కేంద్రం 2,500 కోట్లు- ఆపేయడాన్ని విమర్శించారు. గతంలో రుణమాఫీ కూడా పూర్తిగా అమలు కాలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం నాలుగు విడతలుగా 2014లో ప్రకటించి 2018లో సగం మందికే చెల్లించిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం రూ. 40,683 కోట్ల వ్యయం చేసి, మద్దతు ధరలు కల్పించిందన్నారు. సన్న రకాలకు ఎకరాకు రూ. 500 బోనస్ ప్రకటించి, పీడీఎస్ ద్వారా పంపిణీ ద్వారా పేద రైతులకు మేలు చేసినట్లు వివరించారు. కందులు, సోయాబీన్, జొన్న వంటి పంటల దిగుబడుల పరిమితిని పెంచి ప్రభుత్వమే కొనుగోలు చేసిందని తెలిపారు. రైతు భీమా కొనసాగిస్తూ, 2023 కంటే ఎక్కువ మంది రైతులను భీమా పరిధిలోకి తీసుకురాగలిగామని చెప్పారు. రైతుల ప్రీమియంలను కూడా ప్రభుత్వం చెల్లిస్తోందని పేర్కొన్నారు. మట్టి పరీక్షలు, శిక్షణ కార్యక్రమాలు, డ్రిప్ పరికరాల పంపిణీ వంటి అన్ని పథకాలు పునరుద్ధరించామన్నారు. బీఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయి రైతు పేరుతో విషప్రచారం చేస్తున్నారని, ఇది ప్రజలు నమ్మే స్థితిలో లేదన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు నిజాలు తెలుసుకొని మాట్లాడాలని సూచించారు. గత పదేళ్లలో రైతు సంక్షేమానికి తిలోదకాలు ఇచ్చిన వారే ఇప్పుడు ప్రభుత్వాన్ని నిందించడం సిగ్గుచేటన్నారు. ఇది పవిత్ర మైన కార్యక్రమమని, ఇది శుభసూచకమని, ఇదొక విప్లవాత్మకమైన కార్యక్రమమని అన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించేందుకే భూ భారతిని తీసుకొచ్చామని మంత్రి తెలిపారు. దొంగ పాస్ బుక్‌లకు కూడా రైతు భరోసా ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందని, చెరువులు రహదారులు డొంకలు అన్నీ ఆక్రమణకు గురయ్యాయని మంత్రి తుమ్మల అన్నారు. ఎన్నికల సమయంలో ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పామని, ప్రజలకు ఇచ్చిన మాట మేరకు భూ భారతి తెచ్చామని మంత్రి చెప్పారు. రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దేశ చరిత్రలో నిలచిపోతారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ధైర్యంగా ముందుకు వచ్చారని, తమకు రాజకీయం, అధికారం శాశ్వతం కాదని, ప్రజల సమస్యల పరిష్కారమే తమకు ముఖ్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. అధికారం లోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రైతాంగానికి రూ. 36 వేల కోట్లు వారి అకౌంట్లలో వేశామన్నారు. అనవసరమైన ఖర్చులు తగ్గించి క్రమశిక్షణతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనేది తమ అందరి కోరిక అని, నిక్కచ్చిగా నిర్భీతిగా ధైర్యంగా పాలన చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. రహదారుల నిర్మాణం, విశాలమైన రహదారుల నిర్మాణంతో అభివృద్ధి సాధ్యమని మంత్రి పేర్కొన్నారు. దేశచరిత్రలో భూ భారతి చట్టం నిలవబోతోందని, భారత దేశంలో అత్యధిక పంట పండించింది తెలంగాణ రైతాంగమని, దేశానికి అన్నం పెట్టేది రైతాంగమని మంత్రి తుమ్మల నాగేశ్వరావు పేర్కొన్నారు.

# అమెరికాలో ఇబ్బంది పడితే చెప్పండి

మొదటి పేజీ తరువాయి

సమాధానాలు ఇచ్చారు. కేవలం ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా సమాజంలో, ప్రపంచంలో మంచి మార్పు తీసుకువచ్చే దిశగా ప్రయత్నం చేయాలని విద్యార్థులకు సూచించారు. ప్రపంచవ్యాప్తంగా గొప్ప ఆవిష్కరణలు వస్తున్నాయన్న కేటీఆర్, ఇన్నోవేషన్ రంగంలో ప్రపంచ దేశాలతో భారత్ పోటీపడి రాణించాల్సిన అవసరం ఉందన్నారు. అమెరికాలోని ఉన్నత విద్యా సంస్థల్లో చదువుతున్న భారతీయ విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలన్నారు. రిస్కు తీసుకున్నప్పుడు మాత్రమే కలలు సాకారం అవుతాయి అనడానికి కేసీఆర్ జీవితమే సాక్ష్యమని చెప్పారు. అమెరికా పోవాలన్నా, చదువు కోవాలన్నా ఎన్నో వ్యయ ప్రయాసలకు గురయ్యే వాళ్లమన్న కేటీఆర్.. ప్రపంచం వేగంగా మారిపోయి ఇప్పుడు అనేక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. దాంతోపాటే అమెరికా విద్య కూడా అనేక మందికి అందుబాటులోకి వచ్చిందన్నారు. కేవలం ర్యాంకుల కోసమో, గ్రేడ్ల కోసమో కాకుండా జీవితంలో సాధించాల్సిన ప్రధాన లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. చూస్తుండగానే మనిషి జీవితంలో 50 ఏండ్లు పూర్తవుతాయని ఇంత స్వల్ప కాలంలోనే తమ కలలు, ఆకాంక్షలను అందిపుచ్చుకోవాలన్నారు. లక్ష్యం వైపు సాగే క్రమంలో అవరోధాలు ఎదురైనా, మనతోనే ఉన్న వ్యక్తులు వెనక్కి లాగినా నిబద్ధతతో ముందుకు పోవాలని చెప్పారు. రాజకీయాల్లో చిన్న వయసుగా పరిగణించే నాలుగు పదుల వయసులో పదవులను త్యాగం చేశారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- కోసం ఉద్యమం మొదలుపెట్టిన రోజు అనేకమంది ఆయనను అవహేళన చేశారని తెలిపారు. కానీ 14 సంవత్సరాల నిరంతర పోరాటం తర్వాత ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నప్పుడు సమాజంలోని ప్రతి ఒక్కరు కేసీఆర్‌పై ప్రశంసల కురిపించారని చెప్పారు. అమెరికాలో చదువుకుని ఇండియాకి తిరిగి వచ్చి కంపెనీలు ప్రారంభించాలని విద్యార్థులను కోరారు. మనదేశంలో ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ అనేక అవకాశాలు కూడా ఉన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. మేథోవలస (ఇసశ ఉసశ) మన దేశానికి పెను సవాలుగా మారిందని చెప్పారు. దేశాభివృద్ధిలో, తెలంగాణ అభివృద్ధిలో విదేశాల్లో చదువుకుంటున్న యువత భాగం కావాలని పిలుపునిచ్చారు. ఇకపోతే అక్కడ తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. దీనిలో భాగంగా డాలస్‌లో అమెరికాలోనే అతి పెద్దదైన మహాత్మాగాంధీ విగ్రహాన్ని సందర్శించారు. అక్కడ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహమే ఆయుధాలుగా భారతీయులందరినీ గాంధీ సమాయత్తం చేశారన్నారు. బ్రిటిష్ బానిస సంకెళ్ల నుంచి దేశాన్ని విడిపించి స్వాతంత్య్రం తీసుకొచ్చేందుకు కృషి చేశారని కొనియాడారు. అందుకే ప్రపంచ వ్యాప్తంగా నేటికీ గాంధీని ప్రశంసిస్తూనే ఉంటారని చెప్పారు. అలాంటి విశ్వనాయకుడి విగ్రహాన్ని ఇంత పెద్ద ఎత్తున డాలస్‌లో నెలకొల్పడంలో మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.ప్రసాద్ తోటకూర, కార్యవర్గ సభ్యుల కృషిని కేటీఆర్ అభినందించారు. అనంతరం ఆ సంఘం వ్యవస్థాపక కార్యదర్శి రావు కల్వాల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు, దశాబ్దకాలం పాటు రాష్ట్ర అభివృద్ధికి మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్, వారి కుటుంబసభ్యులు చేసిన కృషి, త్యాగాలను రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మరువలేరని చెప్పారు. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం కేసీఆర్ మార్గనిర్దేశరలో కేటీఆర్ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. కేసీఆర్ విజన్ తెలంగాణకు ఒక గళాన్ని ఇచ్చిందన్నారు. డా.ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ అమెరికాలో అతి పెద్దదైన గాంధీ స్మారకస్థలిని నిర్మించి 10 సంవత్సరాలు పూర్తయిందన్నారు. ఈ నిర్మాణం ప్రవాస భారతీయుల సమష్టి కృషి, ఐకమత్యానికి నిదర్శనమని చెప్పారు.

# రైతులకు రక్షణగా భూభారతి

మొదటి పేజీ తరువాయి

చట్టం అమల్లోకి వచ్చింది. భూ సమస్యలను లేకుండా చేసేందుకు రేవంత్ సర్కార్ చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా నేటి నుంచి ఈ నెల 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి మాట్లాడుతూ.. భూ భారతి చట్టం చరిత్రాత్మకం అని అన్నారు. భూ సంస్కరణలు తెచ్చింది మొదట కాంగ్రెస్ పార్టీనే అని గుర్తు చేశారు. మొదటి చట్టం కాంగ్రెస్ దే.. రెండో చట్టం కూడా కాంగ్రెస్ పార్టీ చేసిందేనని స్పష్టం చేశారు. భూ సంస్కరణల చట్టం కూడా కాంగ్రెస్ తీసుకుని వచ్చిందని తెలిపారు. 2020లో బీఆర్ఎస్ ధరణి చట్టాన్ని తీసుకొచ్చింది. ధరణి చట్టంతోనే సమస్యలు వచ్చాయన్నారు. కాంగ్రెస్ చట్టాలు రైతులకు మేలు చేస్తే.. బీఆర్ఎస్ చట్టాలు ప్రజలకు ఇక్కట్లను తెచ్చాయన్నారు. ధరణిలో కరెక్షన్ చేయడానికి కూడా అవకాశం లేకుండా చట్టం చేశారన్నారు. ధరణికి తాళం వేసుకుని కూర్చున్నారు. భూములు కబ్జా చేసి అక్రమాలకు పాల్పడి వాటిని మార్చకుండా చేసేందుకు ధరణికి తాళం వేసేశారు ఆనాటి పెద్దలు అని మండిపడ్డారు. అనాడు బూర్గుల రామకృష్ణ రావు గురించి ఎలా చెబుతామో నేడు పొంగులేటి గురించి కూడా అలా చెప్పుకోవాల్సి ఉంటుంది. గతంలో భూమికి పన్ను కట్టేవాళ్ళము. నేడు అది లేకుండా పోయింది. గతంలో జమాబంది వుండడం ద్వారా వివాదాలకు ఆస్కారం లేకుండా పోయింది. అసైన్ మెంట్ కమిటీలు లేక పోవడం వల్ల నష్టం కూడా జరిగిందని వెల్లడించారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి వల్ల భూసమస్యలు పరిష్కారం కాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతిని తీసుకొచ్చిందన్నారు. భూ భారతి చట్టం ద్వారా ధరణిలో పరిష్కారం కాని సాదా బైనామా, మిస్సింగ్ సర్వే నంబర్, రైతు వివరాలల్లో తప్పులు, డిజిటల్ సిగ్నిచర్ పెండింగ్, అసైన్డ్ టు పట్టా క్లాసిఫికేషన్, ప్రోహిబిటెడ్ జాబితా మార్పు, సక్సెషన్, పెండింగ్ మ్యుటేషన్, భూసేకరణ సమస్యలు, ఫారెస్ట్, ఇరిగేషన్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ల మధ్య డిస్ప్యూట్ ఉన్న భూముల మార్పు, తదితర అంశాల కోసం భూ భారతి ఆర్వోఆర్ చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని గుర్తు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మనుషులకు ఆధార్‌లాగే భూములకు త్వరలో భూధార్‌ను తీసుకొస్తామని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భూభారతి చట్టం తెచ్చామన్నారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించి భూములను సర్వే చేయిస్తామని తెలిపారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి 3,500 మంది రెవెన్యూ అధికారులను నియమిస్తున్నామని పొంగులేటి చెప్పారు. మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే విప్లవాత్మక చట్టాన్ని తమ ప్రభుత్వం తెచ్చిందన్నారు. దశాబ్దాలుగా ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా.. భూముల సమస్యలు పరిష్కారం కాలేదని చెప్పారు. భూభారతితో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. దేశంలోనే తెలంగాణను అగ్రభాగంలో నిలపాలన్నదే తమ లక్ష్యమని, ప్రజలు ఇచ్చిన శక్తి, ధైర్యంతో ముందుకు వెళుతున్నామని మంత్రి వ్యాఖ్యానించారు. రెవెన్యూ శాఖలో ఉన్న ఇబ్బందులు కష్టాలు ఈ భూ భారతి చట్టంతో పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు.

# తెలంగాణ బీజేపీలో ముదురుతున్న విభేదాలు

మొదటి పేజీ తరువాయి

జరిగిన కీలక సమావేశానికి అత్యధిక సంఖ్యలో ప్రజా ప్రతినిధులు హాజరుకాకపోడం మాత్రం చర్చనీయాంశంగా మారింది. ఇక బీజేపీ వర్క్ షాప్‌కు కేవలం ఎంపీలు ఈటెల, డీకే అరుణ, ఆర్ కృష్ణయ్య, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రఘునందన్ రావు మాత్రమే హాజరైనట్లు తెలుస్తోంది. ఇక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల విషయానికొస్తే కీలకమైన నేతలు ఇందుకు హాజరు కాలేదు.కేవలం నలుగురు మాత్రమే హాజరయ్యారు. ఎంపీల్లో లక్ష్మణ్ నిజామాబాద్ పర్యటనలో ఉన్నందున సమావేశానికి రాలేదనేది సమాచారం. మరోవైపు ధర్మపురి అరవింద్, గోడం నగేశ్ లు వర్క్ షాపుకు దూరంగా ఉన్నారు. ఇక బండి సంజయ్ కరీంనగర్ పర్యటనలో బిజీబిజీ ఉండటంతో సమావేశానికి హాజరుకాలేదని సమాచారం.మరోవైపు బీజెఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి నిర్మల్ పర్యటనలో ఉన్నారట. ఇలా పలువురు కీలక నేతలు దూరంగా ఉండటంతో పార్టీ భవిష్యత్ కార్యక్రమాల రూపకల్పన ఎలా జరుగుతుందనే అంశం పార్టీలో చర్చనీయాంశమైంది. ఇదిలా ఉంటే కిషన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన బీజేపీ వర్క్ షాపులో మాటల యుద్ధం జరిగినట్టు తెలుస్తోంది. పొంగులేటి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర ఇంచార్జ్ అభయ్ పటేల్ మధ్య హాట్‌హాట్ డైలాగ్ వార్ నడిచిందట. ముఖ్యంగా తెలంగాణలో తిరంగా యాత్ర బాగా జరిగిందని ఇంచార్జ్ అభయ్ పటేల్ చెప్పారట. అంతేకాకుండా తెలంగాణలో జరిగినట్టు కర్నాటకలో కూడా జరగలేదని అన్నారట. దీంతో కార్ణాటక ఇంచార్జ్ సుధాకర్ రెడ్డి అభయ్ పటేల్ మధ్య తీవ్ర స్థాయిలో మాటల యుద్ధం జరిగినట్టు సమాచారం. తనని అవమానించే విధంగా మాట్లాడటం సరికాదన్నారు సుధాకర్ రెడ్డి. దీంతో పొంగులేటిపై ఒక్కసారిగా లేచి గట్టిగా అరిచారట బీజేపీ నేతలు. కర్నాటక ఇంచార్జ్ గా ఉన్న పొంగులేటికి తెలంగాణలో పెత్తనం ఏంటని ప్రశ్నించారట. ఏదైనా ఉంటే కర్నాటకలో చూసుకోవాలని బీజేపీ నేతలు అన్నట్లు సమాచారం. ఇదే సమావేశంలో తెలంగాణ ఇంచార్జ్ అభయ్ పటేల్ లీడర్లకు క్లాస్ తీసుకున్నట్టు సమాచారం. బీజేపీ వర్క్‌షాప్‌లో సీరియస్ మీటింగ్ జరిగితే వెనుకాల కూర్చుని ముచ్చట్లు పెట్టడం సరికాదని సుతి మెత్తగా చెప్పినట్టు సమాచారం. అంతేకాదు మీడియాతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే కుదరదని తేల్చి చెప్పారట. ఎంతటి వారైనా పార్టీ లైన్ కు కట్టుబడి ఉండాల్సిందేనని స్పష్టం చేసినట్టు సమాచారం. అంతేకాదు మూడు నాలుగు సార్లు గెలిచాం కాబట్టి మేము ఏది మాట్లాడినా సాగుతుందని అనుకోవడం మానుకోవాలని వార్నింగ్ ఇచ్చారట. మీరు మాట్లాడే మాటలతో పార్టీకి నష్టం జరుగుతుందని అంటూనా కర్ణాటకలో ఒక ఎమ్మెల్యే ఇలా చేస్తే తనదారి తనకు చూపించామని చురకలంటించారట. మొత్తంగా టీ బీజేపీ వర్క్‌షాప్ మాత్రం తీవ్ర కలకలం రేపుతోందనే ప్రచారం జరుగుతోంది. మరోవైపు తెలంగాణ గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ కు పార్టీలో కిషన్ రెడ్డితో పాటు మిగతా నాయకులతో విభేదిస్తున్నారు. మొత్తంగా పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతూ కట్టుదాడుతున్నారు. ఇక రాజా సింగ్ సమర్థించే వాళ్లు ఉన్నారు. ఆయన్ని విమర్శించే వాళ్లున్నారు. మొత్తంగా ఈ వ్యవహారం ఎలాంటి మలుపులు తిరుగుతుందో చూడాల్సి ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

## బీజేపీ వదిలిన బాణం కవిత

మొదటి పేజీ తరువాయి

మొక్కలు నాటడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అంటేనే బందిపోటు దొంగలని వాళ్ల స్కాంలపై విచారణ జరిపించా లని అన్నారు. అలాంటి వారిని శిక్షించే వారు నిద్ర పోకూడదని చెప్పారు. కేటీఆర్ కి అమెరికా లో పెట్టుబడులు ఉన్నాయని, అవి చూసుకొని రావడానికి వెళ్ళారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకపోతే కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు మొజాంజాహీ మార్కెట్ లో పూలు అమ్ముకునేవారన్నారు. కవిత తెలంగాణ తో పాటు ఏపీ లో బ్యూటీ పార్లర్ పెట్టుకునేవారని అన్నారు. తెలంగాణ రాక ముందు వసూళ్ల కోసం వాడుకున్న సంస్థ జాగృతి అని ఆరోపించారు. తెలంగాణ వచ్చాక రైతులకు సహాయం చేస్తామని చెప్పిన కవిత, ఇప్పటిదాకా బీసీ, ఎస్సీలకు నయాపైసా సహాయం ఎందుకు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. బీసీల కోసం మాట్లాడుతున్న కవిత జాగృతిని బీసీల చేతిలో పెట్టాలని డిమాండ్ చేశారు.

# బనకచర్ల ప్రాజెక్టును ఒప్పుకోం!

మొదటి పేజీ తరువాయి

ఆ నీటిని ప్రజా ప్ర యోజనాల కోసం మళ్లించాలని ఏపీలోని కూట మి ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా ఆ వరద నీటిని రాయలసీమతోపాటు ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు మళ్లించాలని భావించింది. తద్వారా తాగు, సాగునీటి అవసరాలు తీర్చవచ్చని చెప్పింది. ఆ క్రమంలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై కేంద్రంతో ఇప్పటికే సీఎం చంద్రబాబునాయుడు చర్చించారు. అలాగే ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను సైతం కేంద్రానికి లేఖ ద్వారా సీఎం చంద్రబాబు వివరించారు. ఈ నేపథ్యంలో జూన్ 2వ తేదీన న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శితోపాటు ఆ శాఖ ఉన్నతాధికారులతో ఏపీ జలవనరులు శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, ఏపీ ప్రభుత్వ నీటి సలహదారు వెంకటేశ్వరరావు సమావేశమయ్యారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం గురించి కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శికి ఏపీ అధికారులు సోదాహరణగా వివరించారు. ఈ సందర్భంగా ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల తెలంగాణకు ఏమైనా నష్టం జరిగే అవకాశముందా అనే విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ అధికారులు.. ఏపీ అధికారులను ప్రశ్నించగా.. వాటికి సైతం రాష్ట్ర అధికారులు స్పష్టమైన వివరణ ఇచ్చినట్లు- తెలుస్తుంది. ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఏపీ ప్రభుత్వం రూ. 81 వేల కోట్లతో నిర్మించ తలపెట్టిన సంగతి తెలిసిందే. మరోవైపు బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణంపై ఇప్పటికే బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కె. కవిత అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌ను ఏపీ నిర్మిస్తుందని ఆమె ఇటీవల మీడియాలో మాట్లాడుతూ గుర్తు చేశారు. ఈ అంశంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.

# రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం

మొదటి పేజీ తరువాయి

దొక్కుతున్నారు. మాజీ మంత్రులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై కేసులు పెడుతున్నారు. రెడ్‌బుక్‌తో వేధించి హింసిస్తున్నారు. పోలీస్ వ్యవస్థ వికృత రూపానికి తెనాలి ఘటనే సాక్ష్యం అన్నారు. తెనాలి పోలీసుల చేతిలో దళితులు, మైనారిటీల ముగ్గురు పిల్లలు దెబ్బలు తిన్నారు. రాకేష్ హైదరాబాద్‌లో జొమాటోలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఆ యువకుడు తెనాలిలోనే ఉండడం లేదు. పాత కేసులో వాయిదా కోసం తెనాలికి వచ్చాడు. రాకేష్‌ను చూడడానికి అతని స్నేహితులు వచ్చారు. వాళ్లు కూడా మంగళగిరి నుంచి వచ్చారు. జాన్ విక్టర్ జూనియర్ అడ్వకేట్. బార్ కౌన్సిల్‌లో సభ్యత్వం కూడా ఉంది. ఐతా నగర్‌లో సివిల్ డ్రెస్‌లో ఉన్న కానిస్టేబుల్ ఎవరితో గోవడ పడుతుంటే ఈ యువకులు అడ్డుకున్నారు. గొడవ పడుతున్న కానిస్టేబుల్‌ను వీళ్లు ప్రశ్నించారు. కేవలం కానిస్టేబుల్‌ను ప్రశ్నించడం వీళ్లు చేసిన తప్పా?. ఏప్రిల్ 24న కానిస్టేబుల్‌ను యువకులు ప్రశ్నించారు. 25న పోలీసులు మంగళగిరి వెళ్లి జాన్ విక్టర్, కరీముల్లాను కొట్టుకుంటూ తీసుకొచ్చారు. తెనాలి పీఎస్‌లో కూడా పడేసి కొట్టారు. ఏప్రిల్ 26న ఐతానగర్‌లో నడిరోడ్డు మీద పడేసి ముగ్గురిని చితకబాదారు. కొట్టొద్దని వేడుకున్నా పోలీసులు వదల్లేదు. యువకుల పరువు ప్రతిష్టలతో ఆడుకుంటూ పడేసికొట్టారు. విక్టర్ జేబులో కత్తి పోలీసులే పెట్టారు. ఈ వ్యవహారంలో తెనాలి టూటౌన్ సీఐ, మరో పీఎస్ సీఐ కూడా ఉన్నారు. ఇద్దరూ వీఆర్వో సమక్షంలో పంచనామా రాసుకున్నారు. అరెస్ట్ చేసిన వాళ్లను సకాలంలో కోర్టు ముందు ప్రవేశపెట్టలేదు. ఇది చట్టాన్ని ఉల్లంఘించడం కాదా అని వైఎస్ జగన్ ప్రశ్నించారు. ఈ ఘటన జరిగిన తర్వాతే ముగ్గురి మీద రౌడీషీట్ తెరిచారు. పోలీసులు ఎంత దుర్మార్గంగా వ్యవహరించారనేది అర్థమవుతోంది. పోలీసులే తీర్పులు ఇస్తున్నారు. జరుగుతున్నది అన్యాయం అని తెలిసి కూడా.. ఎల్లో మీడియా బ్యాచ్ దారుణంగా కథనాలు ఇచ్చింది. గంజాయి బ్యాచ్, రౌడీ షీటర్లంటూ పరువు తీస్తూ కథనాలు ఇచ్చాయి. కేసులు ఎవరి మీదా అయినా ఉండొచ్చు. ఆ వ్యహారాన్ని కోర్టులు చూసుకుంటాయి. చంద్రబాబుపై 24 కేసులున్నాయని నడిరోడ్డు మీదకు తీసుకొచ్చి తన్నడం ధర్మమేనా?. పోలీసులే చట్టాన్ని ఉల్లంఘిస్తారా?. ఇలా చేసే నైతికత పోలీసులకు ఉందా? ఇది ధర్మమేనా?. పరువు, ప్రతిష్టలు తీసే హక్కు పోసులకు ఉందా?. నడిరోడ్డుపై కొట్టే హక్కు పోలీసులకు ఎవరిచ్చారు? పోయిన ఆ కుటుంబాల పరువును ఎవరు తీసుకొస్తారని జగన్ ప్రశ్నించారు. జగన్ వెంట అంబటి రాంబాబు తదితరులు ఉన్నారు.

# మిస్ వరల్డ్ పోటీలపై దుష్ప్రచారం

మొదటి పేజీ తరువాయి

నిర్వహించిన మీడియా సమావేశంలో జూపల్లి మాట్లాడారు. ఈ సందర్భంగా భారాస ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన ఆరోపణలపై మంత్రి స్పందించారు. భారాస చేసిన ప్రతి ఆరోపణపై బహిరంగ చర్చకు నేను సిద్ధం అని ప్రకటించారు. నిజాలు తెలుసుకోకుండా విమర్శలు చేయడం సరికాదన్నారు.. మిస్ వరల్డ్ పోటీల ఖర్చుపై హరీశ్‌రావు తప్పుడు ఆరోపణలు చేశారు. రూ.31కోట్ల ఖర్చులో 21 కోట్లు- స్పాన్సర్ల ద్వారానే వచ్చింది. మరో 12 కోట్ల ఆదాయంపై ఒప్పందాలు ఉన్నాయి. రూ.200 కోట్లు ఖర్చు చేసినట్లు హరీశ్‌రావు ఆరోపిస్తున్నారు. ఆ ఆరోపణలను ఆయన నిరూపిస్తారా? అని సవాల్ విసురుతున్నా. మిస్ వరల్డ్ కంటెస్టెంట్లకు 30 తులాల బంగారం ఇచ్చారనేది అబద్ధం. 30 తులాలు కాదు.. 3 గ్రాములు కూడా ఇవ్వలేదని జూపల్లి అన్నారు.

# తాపీమేస్త్రీ నాగరాజుకు 20 ఏళ్ల జైలు

**హైదరాబాద్ :** సరూర్‌నగర్ పీఎస్‌లో నమోదైన మైనర్ బాలికపై అత్యాచారం కేసులో రంగారెడ్డి కోర్టు నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష విధించింది. సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం రామచంద్రాపురానికి చెందిన దర్శనం నాగరాజు.. అబ్దుల్లాపూర్‌మెట్‌లో ఉంటూ తాపీమేస్త్రిగా పనిచేసేవాడు. సరూర్‌నగర్ పరిధిలో ఉండే మైనర్ బాలికను 2024లో పెళ్లి పేరుతో తీసుకెళ్లి పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. పోక్సో యాక్ట్‌తో పాటు చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసిన సరూర్‌నగర్ పోలీసులు నాగరాజును అరెస్టు చేసి జైలుకు తరలించారు. దర్యాప్తు త్వరితగతిన పూర్తిచేసిన విచారణాధికారి సైదిరెడ్డి... కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన రంగారెడ్డి జిల్లా ఫాస్ట ట్రాక్ కోర్టు.. నాగరాజుకు 20 ఏళ్ల జైలుశిక్ష, రూ.20వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. బాధితురాలికి రూ.6 లక్షల పరిహారం ప్రకటించింది.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు బుధవారం 4 -6 -2025 07



# 53వ డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి. బల్దియా కమిషనర్.**



హనుమకొండ నీలగిరి వార్త.

బల్దియా పరిధి 53వ డివిజన్ లోని మహాత్మనగర్ ప్రాంతం లో కార్పొరేషన్ సాధారణ నిధులు రూ.30 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న సి సి రోడ్%డ%డ్రైన్ నిర్మాణ పనులు, హన్మంతరావు నగర్ లో బల్దియా జనరల్ ఫండ్ నిధులు రూ.15 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న సి సి రోడ్డు నిర్మాణ పనులతో పాటు 54 వ డివిజన్ పరిధి లోని సగర కాలనీ లో రూ.33 లక్షల అంచనా వ్యయం తో నిర్మించనున్న సి సి రోడ్డు నిర్మాణ పనులకు

బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తో కలిసి శంఖుస్థాపన చేసిన స్థానిక వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వంద రోజుల కార్యక్రమం లో భాగం గా 53 వ డివిజన్ లో క్షేత్ర స్థాయిలో పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కరించుటకు అధికారులకు తగు సూచనలు చేసి అనంతరం నిర్వహించిన స్వచ్ఛ ప్రతిజ్ఞ లో పాల్గొన్న శాసన సభ్యులు కమిషనర్ అధికారులు ప్రజలు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ లు గుంటి రజిత శ్రీనివాస్ సోదా కిరణ్ సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్యదర్శి చిలువేరు రవీందర్





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో వారి చాంబర్లో కలిసి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షునిగా ఎన్నికైనందున శ్రీ భద్రకాళి అమ్మవారి చిత్రపటాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందనీ. తర్వాత చంద్రబాబు నాయుడుకి మా అమ్మాయి వివాహ శుభలేఖ అందజేసి ఈ యొక్క వివాహానికి తప్పకుండా తమరు హాజరుకావాలని నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరడం జరిగింది చంద్రబాబు నాయుడుని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి చిలువేరు రవీందర్ రాజేందర్ ఉన్నారు.

# సే నో టూ ప్లాస్టిక్!

**పీసీబీ పోస్టరును మంత్రి కొండా సురేఖ విడుదల**

**ఈ మహత్తర ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యవ్వాలని మంత్రి పిలుపు.**




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ రాష్ట్రాన్ని ప్లాస్టిక్ రహిత స్టేట్ గా చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. తెలంగాణలో ఎవరూ ప్లాస్టిక్ వాడొద్దని.. పర్యావరణాన్ని నష్టపరచొద్దని మంత్రి చెప్పారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి(పీసీబీ) పోస్టరును మంగళవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం-2025 సందర్భంగా "ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం" అనే థీమ్‌తో పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ ఈ పోస్టర్లు పర్యావరణం, వన్యప్రాణులు, మానవ ఆరోగ్యంపై ప్లాస్టిక్ కాలుష్యం వల్ల కలిగే హానికరమైన ప్రభావాల గురించి అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నాయన్నారు. స్థిరమైన పద్ధతులను అవలంభించడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, రీసైక్లింగ్ చేయడం, సరైన వ్యర్థాల నిర్వహణ అవసరాన్ని మంత్రి నొక్కి చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో సమాజ భాగస్వామ్యాన్ని, వ్యక్తులు పాల్గొనేలా ప్రోత్సహించి ప్లాస్టిక్ కాలుష్యానికి వ్యతిరేకంగా చర్యలు చేపట్టాలని మంత్రి సురేఖ సూచించారు. పర్యావరణ సమస్యలను పరిష్కరించడంలో, స్థిరత్వాన్ని ప్రోత్సహించడంలో రాష్ట్రం ప్రభుత్వ నిబద్ధతను మంత్రి నొక్కి చెప్పారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో టీజీ పీసీబీ మెంబర్ సెక్రటరీ గుగులోత్ రవి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ప్రభుత్వంలో నిరుపేదలకు ఇండ్లు

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు.**

**ఐనవోలులో అభివృద్ధి సంక్షేమ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం**



వర్ధన్నపేట నీలగిరి వార్త.

హనుమకొండ ఇందిరమ్మ ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం హన్మకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాల ఆవరణలో వర్ధన్నపేట నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా తనను గెలిపించిన వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలను నియోజకవర్గ ప్రజలకు అందించేందుకు ఎల్లప్పుడు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల కోసం ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వొద్దని, ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇందిరమ్మ ఆలోచన రోటి కపడా, మకాన్ అని, నిరుపేదలకు వాటిని అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామాలు లేవని, ఇన్నేళ్ల తర్వాత మళ్లీ ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందన్నారు. 60 వేల పైగా ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వం తమదని అన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఇందిరమ్మ కమిటీలను వేసి అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. ఇండ్లు నిర్మించుకునే నిరుపేదలకు సహకారం అందించాలని కోరారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునేందుకు మహిళా సంఘాల ద్వారా అప్పు ఇప్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. లబ్ధిదారుల్లో ఎవరికైనా బ్యాంకు ఖాతాలు లేనట్లయితే తన సొంత ఖర్చులతో బ్యాంకు ఖాతాను తీసి ఇచ్చే విధంగా తోడ్పాటున అందిస్తానని పేర్కొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల చెందిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలనుకుంటున్న లబ్ధిదారులకు ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అభినందనలు తెలిపారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఐనవోలు మండలంలోని వివిధ గ్రామాల్లో చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు 336 మంజూరు పత్రాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు రెండు రోజుల్లో ఇండ్ల నిర్మాణాలకు ముగ్గు పోసుకోవాలన్నారు. ఇచ్చిన ప్లాన్ ప్రకారం ఇండ్లు కట్టుకోవాలన్నారు. ఎక్కువ విస్తీర్ణంలో ఇండ్లు నిర్మాణం అప్పుచేసి కట్టుకుంటే ఇబ్బందులు పడతారని, ప్రభుత్వం సూచించిన విధంగా 400 స్క్వేర్ ఫీట్ల నుండి 600 వరకు ఇండ్లు నిర్మించుకోవాలన్నారు. ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలన్నారు. ఇండ్లు నిర్మాణం చేసుకుంటున్న లబ్ధిదారులు హౌసింగ్ ఏఈ, పంచాయతీ కార్యదర్శి సలహాలు తీసుకోవాలన్నారు. ఇల్లు నిర్మాణ ప్రతి దశలో బిల్లులు వస్తాయన్నారు. ప్రతి మండలంలో మహిళా సమాఖ్యల ద్వారా అప్పుగా 50 వేలు, లక్ష రూపాయల వరకు అందించాలని ఆదేశించినట్లు తెలిపారు. మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ఇండ్లు త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా టెస్కాబ్ ఛైర్మన్ రవీందర్ రావు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా నిరుపేదలు ప్రభుత్వం ఇచ్చే ఇండ్ల కోసం ఎదురు చూస్తున్నారని, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా జరగడం సంతోషంగా ఉందన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ఇండ్లు అందించేందుకు ప్రభుత్వం పారదర్శకంగా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతి అని, ఒకే దఫాలో రెండు లక్షల రైతుల రుణ మాఫీ చేశారని అన్నారు. రాష్ట్రంలోని రైతులకు రైతు భరోసాతో పెట్టుబడి సాయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్నారని అన్నారు. సన్న వడ్లకు బోనస్ ఇస్తున్న దేశంలోని ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. మహిళలు, యువతకు ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందన్నారు.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రభుత్వానికి ధన్యవాదాలు**
**కట్కూరి సుజాత కొండపర్తి**

తమకు రేకుల ఇల్లు మాత్రమే ఉందని, వర్షం వస్తే అనేక ఇబ్బందులు పడతామని , ఇల్లు కట్టుకునే ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడుతున్న తమకు ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకునే విధంగా మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం , ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు ధన్యవాదాలు.

**ఇల్లు వచ్చినందుకు సంతోషంగా ఉంది**
**విమల, వనమాల కనిపర్తి**

నిరుపేద కుటుంబం, మా బిడ్డలు చదువుకోవడానికి ఆర్థిక స్తోమత లేదు. నా బిడ్డ పరిస్థితి తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు నా బిడ్డ చదువుకు సహకారం అందిస్తున్నారు, ఇందిరమ్మ ఇల్లు వచ్చినందుకు సంతోషంగా ఉంది. ప్రభుత్వానికి రుణపడి ఉంటాను, ప్రభుత్వానికి ధన్యవాదాలు. సమావేశము అనంతరం మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, అధికారుల చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. అదే విధంగా పలు గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాల ప్యాకెట్లను వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో విద్యాలత, గృహ నిర్మాణ శాఖ డి ఈ సిద్దార్థ నాయక్, స్థానిక తహసిల్దార్ విక్రమ్ కుమార్, ఎంపీడీవో రఘుపతి రెడ్డి, ఇతర అధికారులు, వివిధ గ్రామాలకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సందర్శన

**తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ డైరెక్టర్ కే. సురేంద్ర మోహన్**





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్ డైరెక్టర్ కే. సురేంద్రమోహన్ ఐఏఎస్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించినారు. ఈ సందర్భంగా వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి వారి కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకముగా కలిసి పూల బొకే శాలువాతో సత్కరించి స్వాగతించినారు. ఈ సందర్భంగా కే. సురేంద్రమోహన్ ఐఏఎస్ వ్యవసాయ మార్కెట్ లోని అన్ని యార్డులను పర్యవేక్షించి యార్డులలో జరిగే వ్యవసాయ ఉత్పత్తుల వ్యాపార లావాదేవీలను, గిట్టుబాటు ధరలు, యార్డులలో అందుబాటులో ఉన్న సదుపాయాల గురించి ప్రత్యక్షంగా రైతులను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను కూడా సందర్శించి అందులో ఉన్న సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా వరంగల్ వ్యవసాయ మార్కెట్ అన్ని యార్డులలో నెలకొన్న పరిస్థితులను కమిషనర్ కి వివరిస్తూ ఛాంబర్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి యార్డులలో సీసీ కెమెరాలు లైటింగ్ లను తగిన విదముగా ఏర్పాటు చేయాలని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణము వలన పండ్ల వ్యాపారులు తమ వ్యాపారాలను చేయలేకపోతున్నారని అట్టి నిర్మాణమును వీలైనంత త్వరగా పూర్తిచేయాలని, ఛాంబర్ కోరికపై కేటాయించిన, ముసలమ్మ కుంట మార్కెట్ స్థలములో మౌలిక సదుపాయాలు కల్పించి, ముసలమ్మ కుంట మార్కెట్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా సత్వర చర్యలు తీసుకోవాలని కోరినారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యంత్రమును అందుబాటులోకి తెచ్చి కార్మికులకు వైద్య సదుపాయాలను మెరుగుపరచాలని కోరినారు. అంతియేగాక యార్డులలో చోటు చేసుకుంటున్న దొంగతనాలను అరికట్టడానికి సెక్యూరిటీ సిబ్బందిని పెంచి ఈ సమస్యను పరిష్కరించాలని కోరినారు. మార్కెట్ కమిషనర్ పర్యవేక్షణ సందర్భంలో ఛాంబర్ అధ్యక్షుల వారితో మార్కెట్ రీజనల్ జాయింట్ డైరెక్టర్,ఛాంబర్ ఉపాధ్యక్షులు శ్రీ మొగిలి చంద్రమౌళి , సంయుక్త కార్యదర్శి సాగర్ల శ్రీనివాస్ , కోశాధికారి శ్రీ అల్లే సంపత్ , అడ్తి సెక్షన్ అధ్యక్షులు ఎన్ రెడ్డి లింగారెడ్డి , కార్యదర్శి శ్రీ కంచ సంపత్ , కాటన్ సెక్షన్ అధ్యక్షులు శ్రీ చింతలపల్లి వీరారావు , చిల్లీస్ సెక్షన్ అధ్యక్షులు శ్రీ రాజేష్ డి కరాణి , ఎక్స్పోర్ట్ అండ్ ఇంపోర్ట్ సెక్షన్ అధ్యక్షులు దేవ రమేష్ బాబు , కార్యదర్శి గోపాల సత్యనారాయణ , ఇతర మార్కెట్ అధికారులు వివిధ సెక్షన్ల అధ్యక్ష కార్యదర్శులు, రైతులు మొదలగు వారు పాల్గొన్నారు.

# చోరీలపై ఫోకస్ పెట్టండి: వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్



పోలీస్ స్టేషన్ల పరిధిలో చోరీల నియంత్రణపై ప్రతి పోలీస్ అధికారి నజర్ పెట్టాలని వరంగల్ కమిషనర్ అధికారులకు పిలుపు నిచ్చారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో నిర్వహించారు. వరంగల్ కమిషనరేట్ చెందిన పోలీస్ అధికారులు పాల్గొన్న ఈ సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా ఆస్తి నేరాలపై సమీక్షా జరిపారు. ఇందులో ప్రధానంగా పెండింగ్ చోరీ కేసుల్లో నిందితుల అరెస్ట్, సోమ్ము రికవరీ, పెండింగ్ లో వున్న చోరీ కేసులు, నిందితుల అరెస్ట్ పై సీపీ సమీక్ష జరపడం తో పాటు, సుధీర్ఘ కాలంగా పెండింగ్‌లో వున్న ఇతర కేసులపై సమీక్ష జరిపడంతో పాటు పెండింగ్‌కు గల కారణాలను పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకోని, కేసుల పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలను పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకై సిసి కెమెరాల ఏర్పాటుకు ప్రజలను భాగస్వాములను చేయడంతో సిసి కెమెరాల ప్రాధాన్యతపై ప్రజలకు అవగహన కల్పించాలని. నేరాలకు సంబంధించి అధికారులు దర్యాప్తు సమయం లో టెక్నాలజీ తో పాటు శాస్త్రీయ పద్ధతిలో దర్యాప్తు చేపట్టాలని, చోరీలపై పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రజలకు అవగాహన కల్పించాలని ముఖ్యంగా వాహనాల చోరీలకు సంబంధించి వాహనాలను ఇంటిలో పార్కింగ్ చేసుకోనే విధంగా ప్రజలకు సూచించాలని సీపీ తెలియజేసారు. రాబోవు బక్రీద్ పండుగను దృష్టి లో పెట్టుకొని మూగజీవాల రవాణా పై ప్రత్యేక దృష్టి పెట్టడం పాటు, పండుగ వేళ దర్గాల వద్ద పతిష్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయాలని.వరంగల్ కు వున్న కీర్తి ప్రతిష్టలకు తగ్గట్లుగా పోలీసింగ్ వుండాలి. ప్రతి పోలీస్ బేసిక్ పోలీసింగ్ పై దృష్టి పెట్టాలని పోలీస్ కమిషనర్ అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశంలో డీసీపీలు షేక్ సలీమా రాజమహేంద్రనాయక్, అంకిత్‌కుమార్, జనగాం ఏఎస్పీ చైతన్య, అదనపు డిసిపిలు రవి, సురేష్‌కుమార్‌తో



పాటు ఏసీపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్నారు.

## 80వ పుట్టినరోజు జరుపుకున్న ఆలంపల్లి గురునాథం

**ఘనంగా జరిపిన కుటుంబ సభ్యులు**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణానికి చెందిన రిటైర్డ్ హెచ్ఎం ఆలంపల్లి గురునాథం 80వ జన్మదినాన్ని కుటుంబ సభ్యులు స్థానిక రిటైర్డ్ ఉద్యోగస్తుల భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తన తండ్రి జన్మదిన ప్రతి సంవత్సరం రిటైర్డ్ ఉద్యోగస్తుల భవనంలో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆయన మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కుమారుడు కోడలు ఆలంపల్లి శ్రీనివాస్ అనిత, కూతుర్లు అల్లుళ్లు తొడుపునూరి దయానంద్ పద్మశ్రీ, చంద దయాకర్, సువర్ణ, రామిని శ్రీనివాస్ రేవతి,టి.రాధాకృష్ణ అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలకు పరిష్కారం

**భూ సమస్యల దరఖాస్తులు స్వీకరణ**

**భూభారతి చట్టం రెవిన్యూ సదస్సులు**

**భూభారతి రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి**

**దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**





దేవరకొండ నీలగిరి వార్త

రెవెన్యూ సదస్సులో ఎలాంటి భూ సమస్యలు ఉన్న పరిష్కారం చేసుకోవచ్చని దేవరకొండ తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని అమలోకి తీసుకురావడంతో మండలంలోని మైనంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం భూభారతి చట్టం రెవిన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అనేకమంది రైతులు భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు అందించారని తెలిపారు ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమి రామ్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెవెన్యూ శాఖ మంత్రి శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో ప్రారంభించినటువంటి భూభారతి రైతులలో ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ నియోజకవర్గం వ్యాప్తంగా ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారని తెలిపారు.

## గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి

**ముఖ్యమంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే**

**యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలుకు నిధులు మంజూరు**

**200 కోట్ల రూపాయలు మంజూరు చేసిన సీఎంకు కృతజ్ఞతలు**



దేవరకొండ నీలగిరి వార్త

వెనకబడినటువంటి గిరిజన నియోజకవర్గ మైనటువంటి దేవరకొండ ప్రాంతానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ రెండో విడతలో మంజూరు చేయడం, వెనువెంటనే 200 కోట్ల రూపాయలు మంజూరు చేయడం పట్ల దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతంలో తాను ఎమ్మెల్యేగా కొనసాగిన రోజులలో అత్యధికంగా గురుకుల పాఠశాలలను మోడల్ స్కూల్ లను మంజూరు చేయించడం జరిగిందని తిరిగి తన హాయంలోనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఏర్పాటు చేసుకోవడానికి సంతోషంగా ఉందని తెలిపారు. మరో మరో ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందుతాయి

**ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య**





నీలగిరి వార్త,హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఇందిరా సెంటర్ నందు అంగన్వాడి టీచర్స్ ,హెల్పర్స్‌కి రాష్ట్ర ప్రభుత్వం రిటైర్మెంట్ వయస్సు 60 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాలకు పెంచినందుకు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ లక్ష రూపాయల నుంచి రెండు లక్షల రూపా యలు ప్రకటించినందుకు ఐ ఎన్ టి యు సి అనుబంధ ఇందిరా ప్రియదర్శిని అంగన్వాడి టీచర్స్,హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డికి,మంత్రి దనసరి సీతక్క చిత్రపటాలకు మంగళవారం పాలాభిషేకం చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐ ఎన్ టి యుసి నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య, బ్లాక్ ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు చిట్యాల అమర్నాథ్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడి టీచర్స్,హెల్పర్స్ కి రిటైర్మెంట్ బెనిఫిట్స్ లక్ష రూపాయల నుంచి రెండు లక్షల రూపాయల వరకు,రిటైర్మెంట్ వయస్సు 65 సంవత్సరాలు రాష్ట్ర ప్రభుత్వం పెంచడం అభినందనీయం అని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందుతాయని,సామాజిక తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ద్వారానే సాధ్యమని అన్నారు. యూనియన్ నాయకులు,అంగన్వాడి టీచర్స్,హెల్పర్లు మిఠాయిలు పంచుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి ఐ ఎన్ టి యుసి నాయకులు అంగన్వాడి టీచర్స్,హెల్పర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షుడు మేళ్ళచెరువు ముక్కంటి,ఐ ఎన్ టి యు సి నాయకులు సలిగంటి జానయ్య,మద్దం నాగేందర్, అంగన్వాడి టీచర్స్,హెల్పర్లు, యూనియన్ అధ్యక్షురాలు డి. శాంతారాజ్యం,రాములమ్మ,కె.సునిత కుమారి, ఎన్.సధారాణి,కె.కళ్యాణి, సుజాతా ,రేణుకా, అక్కమ్మ,తిరుపతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ సంఘం 2వ వార్డు యూత్ అధ్యక్షుడి నియామకం

**నియామక పత్రం అందజేసిన హుజూర్ నగర్ నియోజకవర్గ బిసి అధ్యక్షుడు ధూళిపాళ శ్రీనివాసరావు.**



నీలగిరి వార్త హుజూర్ నగర్

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణం లోని 2వ, వార్డు యూత్ అధ్యక్షుడిగా వేముల అఖిల్ ను నియమిస్తూ జాతీయ బిసి సంక్షేమ సంఘం హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు ధూళిపాళ శ్రీనివాసరావు మంగళవారం పట్టణంలోని బిసి భవన్ లో నియామక పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ధూళిపాళ శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత అని రంగాల్లో ముందుండాలని, బిసిలకు జనాభా ప్రాతిపదికన రావాల్సిన ప్రభుత్వ పథకాలు సాధించడంలో బిసి యువత కీలకమైన పాత్ర పోషించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుల గణన చేపట్టి బిసి లకు స్థానిక ఎన్నికల్లో,విద్యా ఉద్యోగాల్లో 42 శాతం ఇవ్వాలని నిర్ణయిస్తూ శాసనసభలో ఆమోదం తెలిపిన బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగిందని,అట్టి బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదం తెలపాలని,కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బిసి కుల గణన కార్యక్రమాన్ని వెంటనే చేపట్టాలని ,తెలంగాణ ప్రభుత్వం పంపించిన బిల్లుని వెంటనే ఆమోదం తెలపాలని, స్థానిక రిజర్వేషన్ తో పాటు విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగపరమైన రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు,పట్టణ మహిళా అధ్యక్షురాలు గూడెపు దీప,పట్టణ ఉపాధ్యక్షుడు చేపూరి నరసింహా చారి,చిలక రాజ్ అజయ్ కుమార్, వార్డు ఇన్చార్జులు బండి నాగేశ్వరరావు,యుగంధర్ ఆచారి, శెట్టి శ్రీనివాస్,కొత్తూరి హనుమాచారి, వట్టికూటి శ్రీనివాస్ గౌడ్,వెంకటరత్నం, క్రాంతి కుమార్,బ్రహ్మాచారి, వై.లింగరాజు, వెంకటరమణ,రాగి రాజశేఖర్,కర్నే కృష్ణ, రావి నూతల ఇందిర,కొట్టు శేఖర్, ఓరుగంటి మధు,తదితరులు పాల్గొన్నారు.

## మా భూములు మాకేం అంటూ మరలబడ్డ రైతులు

**రిహాబిటేషన్ సెంటర్కు వ్యతిరేకించిన రైతులు**

**నిరసన తెలిపిన జానీ జానీ తండా**

**దేవరోనితండా రైతులు**

**ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం**

**అందజేసిన రైతులు**





దేవరకొండ నీలగిరి వార్త

మా భూములు మాకేం అంటూ తిరగబడ్డ ...రైతాంగ గిరిజనులు తమ భూములను ప్రభుత్వం తీసుకోవాలని చూస్తుందని మా భూములను ఎట్టి పరిస్థితుల్లో ఇచ్చే ప్రసక్తే లేదని కోరుతూ కొండమల్లేపల్లి మండలంలోని జానీ జానీ తండా, దేవరోని తండా రైతులు ఆర్డీవో కార్యాలయం ముందు మంగళవారం ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వారు ఆర్డీవో కార్యాలయం నుండి నిరసనగా ప్లే కార్డులను చేత బుని బస్టాండ్ లోని విగ్రహానికి వినతి పత్రం పూలమాలలు సమర్పించి అనంతరం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెల్లి పాకల రిజర్వాయర్లో భూములు కోల్పోయిన పెల్లిపాకల, గుడి తండా గ్రామస్తులకు మండల పరిధిలోని దేవరకొండ జానీ జానీ తండా గ్రామాలలో రిహాబిటేషన్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చేస్తున్న సర్వే నిలిపివేయాలని రెండు తండాలకు చెందిన రైతులు మంగళవారం ఆర్డిఓకు మొరపెట్టుకున్నారు. ప్రభుత్వ భూమి మండలంలో ఉన్నప్పటికీ తమ తాతల నాటినుండి వ్యవసాయం చేసుకుంటున్న భూములను లాక్కోవాలని చూడడం సరైన పద్ధతి కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామావత్‌రాజు,రామావత్ కొట్యా, రామావత్ హనుమంతు ,రామావత్ మల్లేష్ , రమావత్ శంకర్, ఇస్లావత్ రామచంద్, ఇస్లావత్ ధర్మ, ఇస్లావత్ రామచంద్రు , ఇస్లావత్ ధర్మ,ఇస్లావత్, భాను ఇస్లావత్ శంకర్,

## దేవరకొండ పురపాలకలో వందరోజుల ప్రణాళిక

**ప్రజల భాగస్వామ్యం తోటే స్వచ్ఛ పురపాలక సాధ్యం**

**పట్టణ ప్రజలు సహకరించాలి**

**తడి చెత్త పొడి చెత్త ట్రాక్టర్కు అందించాలి**

**ప్రతి వార్డులో అవగాహన సదస్సులు**

**వంద రోజుల ప్రణాళిక మొదటి రోజు ప్రారంభించిన**

**మున్సిపల్ కమిషనర్ వై .సుదర్శన్**



దేవరకొండ నీలగిరి వార్త

ఒక మార్పు - అభివృద్ధికి మలుపు అనే నినాదంతో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా 5వ వార్డు నందీశ్వర్ నగర్ లో మున్సిపల్ కమిషనర్ వై .సుదర్శన్ మాట్లాడుతూ ఇంటింటి చెత్త సేకరణ, తడి పొడి చెత్త వేరువేరుగా సేకరించడం, వేరు చేసిన చెత్తను మున్సిపల్ స్వచ్ఛ ఆటోకు ఇవ్వాల్సిందిగా మరియు తడి చెత్త నుండి ఇంట్లోనే ఎరువును తయారు చేయడం. ప్లాస్టిక్ వాడకుండా బట్ట సంచులను వాడకం, పట్టణ పరిధిలో ఉన్న వ్యాపారస్తులు మరియు దుకాణదారులు ట్రేడ్ లైసెన్స్ ఉన్నవాళ్లు ప్రతి ఇయర్ చేసుకోవాల్సిందిగా అలాగే లేని వాళ్ళు కొత్తగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాల్సిందిగా తెలియజేయడం వంటి విషయాలపై అవగాహన కలిపించడం జరిగింది.

ఇట్టి కార్యక్రమం లో సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ సీనియర్ అసిస్టెంట్ రాకేష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సక్రు నాయక్, వార్డు అధికారులు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిగా పుట్టల నాగయ్య ఎన్నిక

నీలగిరి వార్త/ జూన్ 3 / నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్



వేములపల్లి గ్రామ శాఖ కార్యదర్శిగా పుట్టల నాగయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం వేములపల్లి గ్రామంలో సీపీఐ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు సిపిఐ గ్రామశాఖ కార్యదర్శిగా పుట్టల నాగయ్యను, సహాయ కార్యదర్శి గా పుట్టల కృష్ణ ను నియమించారు, అనంతరం వారు మాట్లాడుతూ మాపై నమ్మకం తో అప్పగించిన బాధ్యత ను పటిష్టంగా అమలు చేస్తు ఈ గ్రామంలో సీపీఐ పార్టీనీ బలపరుస్తూ పేద ప్రజలకు కార్మికులకు కర్షకులకు అండగా ఉంటూ పార్టీని అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు జడ భీమయ్య బస్కా పరమేష్, మాతంగి సత్యం వలంపట్ల సుధాకర్ సంపత్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోను అందించిన స్వీపర్

**నిజాయితీ చాటుకున్న స్వీపర్ ను అభినందించిన ఆర్టీసీ అధికారులు**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ బస్ స్టేషన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాచర్లకు చెందిన సుబ్బారావు రూ.30 వేల విలువైన మొబైల్ ను పోగొట్టుకున్నాడు. ఆర్టీసీ బస్ స్టేషన్ లో స్వీపర్ గా పనిచేస్తున్న ముత్తమ్మకు దొరకగా డిపో అధికారులకు అందజేసింది. అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు విచారణ జరిపి మంగళవారం బాధితునికి డిపో కార్యాలయంలో మొబైల్ అందజేశారు. నిజాయితీ చాటుకున్న స్వీపర్ కు ఆర్టీసీ అధికారులు అభినందనలు తెలిపారు. ఆర్టీసీ అధికారులకు, స్వీపర్ కు బాధితుడు కృతజ్ఞతలు తెలిపారు.

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్విటి ఎన్నిక

దేవరకొండ నీలగిరి వార్త



స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఓబిసి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్విటి ఎన్నిక కావడం జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎన్విటి మాట్లాడుతూ ఓబీసీ బ్యాంకు ఉద్యోగుల హక్కులకై వారి సమస్యలు ఏదున్న పరిష్కరిస్తానని ఈ సందర్భంగా వారన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## దేవరకొండ గిరిజన బాలికల గురుకుల సి ఓ ఈ కళాశాలలో ఐఐటి జేఈఈలో ర్యాంకులు సాధించిన విద్యార్థినిలు

**కే . జోష్ణ 1219 ఐఐటి ర్యాంకు**

**ఎన్. హన్సిక 1473 ఐఐటి ప్రిపరేటి ర్యాంకు**

**విద్యార్థినీలను అభినందించిన ప్రిన్సిపాల్**






దేవరకొండ నీలగిరి వార్త

ఐఐటీ జేఈఈ అడ్వాన్స్ పరీక్షల్లో గిరిజన విద్యార్థినిలు ప్రతిభ చూపించారని దేవరకొండ గిరిజన బాలికల గురుకుల సి ఓ ఈ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ .కళ్యాణి మంగళవారం తెలిపారు. కళాశాలకు చెందిన జె. జోష్ణ 1219 ఐఐటి ర్యాంకు, ఎన్. హన్సిక1473 ఐఐటి ప్రిపరేటి ర్యాంకు సాధించడం పట్ల విద్యార్థినీలను అభినందిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. తమ కళాశాలలోని విద్యార్థినిలు ఇప్పటికే మంచి ప్రతిభ కనబరుస్తూ అటు పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత మరియు ఇంటర్మీడియట్ లో స్టేట్ ర్యాంకులు సాధించారని తెలిపారు. ఈ ఘనత సాధించిన విద్యార్థినిలను నలగొండ జిల్లా ఆర్సిఓ బలరాం నాయక్, ప్రిన్సిపాల్ ఎస్ . కళ్యాణి, కళాశాల అధ్యాపక బృందం నాన్ టీచింగ్ సిబ్బంది అభినందనలు తెలిపారని పేర్కొన్నారు.

# అక్రమ ఇసుక పట్టివేత

## సరైన అనుమతి పత్రాలు లేకుండా ఇసుక తరలిస్తే వారిపై కఠిన చర్యలు: మిర్యాలగూడ రూరల్ ఎస్సై మల్లికంటి లక్ష్మయ్య

నీలగిరి వార్త: జూన్ 3/ నల్గొండ జిల్లా ప్రతినిధి:శంకర్




తడకమల్ల గ్రామ శివారులో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు అనే సమాచారం మేర కు తడకమల్ల గ్రామ శివారులో పెట్రోల్ సిబ్బంది వెళ్లగా ట్రాక్టర్లో ఇసుక నింపుకొని వస్తూ పోలీసు వారిని చూసి ట్రాక్టర్ను వదిలి పారిపోయినాడు. ట్రాక్టర్ కి ఎటువంటి నెంబర్ లేవు ట్రాక్టర్ డ్రైవర్ యజమాని వివరాలు తెలుసుకోగా నేరేడుచర్ల మండలం దాచారం గ్రామానికి చెందిన పేర్ల కార్తీక్ తండ్రి లక్ష్మయ్య గా గుర్తించారు ఆ ట్రాక్టర్ పోలీస్ స్టేషన్ తరలించి యజమానిపై కేసు నమోదు చేసినట్టు మిర్యాలగూడ రూరల్ ఎస్సై తెలిపారు.

# బక్రీద్ పండుగను శాంతియుతంగా, మత సామరస్యంతో జరుపు కోవాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్.
## సోషల్ మీడియాలో వచ్చే వార్తల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
## జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర






కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:
బక్రీద్ పండుగను శాంతియుతంగా,మత సామరస్యంతో జరుపుకో వాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పిలుపు నిచ్చారు. మంగళవారం కామారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో ఈనెల 7న బక్రీద్ పండుగ సందర్భంగా పోలీస్ , పశుసంవర్ధక, రెవిన్యూ, రవాణా,మున్సిపల్ కమీషనర్స్ ముస్లిం మత పెద్దలు, వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ , జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర , అదనపు కలెక్టర్ విక్టర్ తో కలిసి కలెక్టర్ శాంతి కమిటీ సమావేశం జరిగింది.బక్రీద్ పండుగ ఏర్పాట్ల గురించి, ప్రార్థనా స్థలాల పరిశుభ్రత, గోవుల అక్రమ రవాణాను నివారించడం మరియు , బందోబస్తు నిర్వహణ ఇతర సంబంధిత అంశాల గురించి చర్చించడం జరిగింది.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మత సామరస్యానికి చిహ్నంగా బక్రీద్ పండుగ నిర్వహించుకునేలా పటిష్ట ప్రణాళికతో ముందుకు పోతున్నామన్నారు. గోవుల అక్రమ రవాణా జరగకుండా చెక్‌పోస్టులను ఏర్పాటుచేయాలని పోలీసుశాఖకు సూచించారు.
గోవులను రక్షించడంలో భాగంగా పోలీస్ శాఖ వాహనాలను సీజ్ చేసినప్పుడు గోవులను గోశాలకు తరలించినప్పుడు వాటికి ఆహారం అందించడానికి మున్సిపల్ శాఖ తరపున చర్యలు తీసుకోవాలన్నారు. బక్రీద్ పండుగ ఏర్పాట్లకు మున్సిపల్, గ్రామపంచాయతీ అధికారులు సహకారం అందించాలని తెలిపారు. ప్రార్థనా స్థలాలను పరిశుభ్రంగా ఉంచాలని ఏదైనా చిన్న సమస్య తలెత్తినా వెంటనే పోలీసులకు మరియు అధికారులకు తెలియజేయాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు ఏ వర్గానికి చెందిన వారైనా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అవసరమైతే పీడీ యాక్ట్ కూడా ప్రయోగించడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు.ఎక్కడైనా సమస్య ఉన్నట్లయితే సంబంధిత పోలీసులకు సమాచారం అందిస్తే పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు.
జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నామన్నారు.సోషల్ మీడియాలో వచ్చే వార్తలపై ప్రజల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే జిల్లాలో పోలీస్ అధికారులు దృష్టికి తీసుకురావాలని స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వి విక్టర్, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి ఆర్డీవో వీణ,జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి,మున్సిపల్ కమిషనర్, పశుసంవర్ధకశాఖ సిబ్బంది, పోలీస్ యంత్రాంగం, రవాణా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం మాచారెడ్డి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారులకు, ఇంటి నిర్మాణానికి ముగ్గు వేసి మంజూరి పత్రాలు అంధ చేసినారు. త్వరగా ఇంటి నిర్మాణం చేసుకోవాలని లబ్ధిదారులకు కలెక్టర్ తెలిపారు అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్దిదారులు త్వరగా నిర్మించుకునే విధంగా అధికారులు ప్రోత్సహించాలని తెలిపారు. అనంతరం ఇండ్ల నిర్మాణం పత్రాన్ని కలెక్టర్ లబ్దిదారురాలు పిట్టల రాధిక కు అందజేశారు.ఈ కార్యక్రమంలో పిడి.విజయపాల్ రెడ్డి ఎంపీడీవో తాసిల్దార్ మరియు స్పెషల్ ఆఫీసర్ దీహాసింగ్ ఏ ఈ హౌసింగ్ ప్రజలు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కొనసాగింపు..!!

## అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు.
## రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు
## పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

పెద్దపల్లి జిల్లా ఇన్చార్జ్ : నీలగిరి వార్త : జూన్ 3 :
సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమిం చిందని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఈ నిషేధాజ్ఞలు 01-06-2025 నుండి 01-07-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) బి ఎన్ ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి గారు హెచ్చరించారు

**డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు.**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్‌లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-06-2025 నుండి 01-07-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) బి ఎన్ ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు..**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (ఏ )నుండి (ఎఫ్ ) మరియు 22 (2) (ఏ ), ( బి ), 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 నెంబర్ ఐ ఎక్స్ ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 01-06-2025 ఉదయం 6:00 నుండి 01-07- 2025 ఉదయం 6 గంటల వరకు



ఆమలులో వుంటుంది. అని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటన లో తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

# ధనుర్ భాణ రామాంజనేయ స్వామి విగ్రహ నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే దంపతులు





పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ : నీలగిరి వార్త : జూన్ 3 :

రామగుండం బి- పవర్ హౌస్ రహదారి సమీపంలో ఇటీవల వెలసిన ధనుర్ భాణ రామాంజనేయ స్వామి విగ్రహ నిర్మాణ పనులను ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి వెళ్లి పరిశీలించారు.సందర్భంగా కొండపై ఇటీవల బయటపడిన ఆంజనేయస్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. ఇదే స్థలంలో నిర్మాణం జరుగుతున్న 108 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహ నిర్మాణ పనులను ఆయన పర్యవేక్షించారు. నిర్మాణం చేస్తున్న సదరు కాంట్రాక్టర్ ను కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాముని కొండపై గతంలో బయటపడిన ధనుర్ భాణ ఆంజనేయస్వామి చిన్నపాటి విగ్రహం ప్రాంతంలోనే ఈ భారీ విగ్రహానికి శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు ఆధ్యాత్మిక చింతనలో ఉండాలన్నారు. అదేవిధంగా ఆంజనేయస్వామి దయతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రజల ఆకాంక్ష మేరకు త్వరలోనే భారీ విగ్రహం రాముని గుండాల గుట్టపై రూపుదిద్దుకుంటుందని అన్నారు. ఇది తెలంగాణ ప్రాంతం లోనే ఆంజనేయ స్వామి విగ్రహం మణి మకుటం గా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# నిజాయితీగా పని చేయాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.




నిజాయతీగా పనిచేస్తూ పోలీస్ శాఖకు కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తూ ఎస్ఐగా పదోన్నతి పొందిన జనార్ధన్, నారాయణ, సీతారాములు సీపీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలను అందజేశారు. పోలీసులపై ప్రజలకు నమ్మకం కలిగేలా విధులు నిర్వహించాలని సీపీ ఎస్ఐలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన విభాగం అదనపు డీసీపీ రవి పాల్గొన్నారు.

# తెలంగాణ సోషల్ వెల్ఫేర్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ వి.ఎస్. అలుగు వర్షిని కార్యదర్శిని తొలగించాలి



## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నమోదు చేసి శిక్షించాలి.
## ఆకుల బాబు తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:
తెలంగాణ సోషల్ వెల్ఫేర్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ వి ఎస్ అలుగు వర్షిని ఈమధ్య రెసిడెన్షియన్లో చదువుతున్న పేద(ఎస్సీ ఎస్టీ బీసీ,మైనారిటీ) విద్యార్థులపై చేసిన అనుచిత వ్యాఖ్యలు ఎస్సీ ఎస్టీ విద్యార్థులను అవమానపరిచే విధంగా ఉన్నాయి. “విద్యార్థులతో మరుగుదొడ్లు కడిగిపిస్తే తప్పేంటి అని వాళ్ళు వారి ఇంట్లో ఏ ఏ పనులు చేస్తారో ఆ పనులు హాస్టల్లలో తరగతి లో గదుల్లో కూడా చేయాలని “నిస్సిగ్గుగా విద్యార్థులను అవమానించారు. ముఖ్యమంత్రి,మంత్రుల పిల్లలు చదువుతున్న పాఠశాలల విద్యార్థులను ఉద్దేశించి ఈ విధంగా మాట్లాడతారా ?కేవలం ఎస్సీ ఎస్టీ పేద పిల్లలపైనే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం చాలా దుర్మార్గం. విద్యార్థుల పట్ల ఇలాంటి కుల అహంకార ధోరణి ఉండడం సిగ్గుచేటు. బ్యూరోక్రసిలో చాలామంది మనువాద మనస్తత్వంతో ఉండడం వల్లనే ఇలా ప్రవర్తిస్తున్నారు. విద్య హక్కు చట్టం ప్రకారం విద్యార్థి చేత పని చేయించిన తల్లిదండ్రుల పైనే కేసు పెట్టాలని చట్టం చెబుతుంటే విద్యార్థుల చేత మరుగుదొడ్లు కడిగిస్తానని, బాలల హక్కులు కాలరాస్తున్న వర్షిని తొలగిస్తూ ఆమెను రాష్ట్ర ప్రభుత్వం కచ్చితంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అంటే అంత చులకనగా కనిపిస్తున్నారా? అడిగిన తల్లిదండ్రులను కూడా బెదిరించి వారి అడ్మిషన్ రద్దు చేస్తామని హెచ్చరించడం ప్రజాస్వామ్యంగా ప్రభుత్వం భావిస్తుందా? ఇలాంటి అధికారులను కొనసాగించడం రాష్ట్ర ప్రభుత్వనికి మచ్చగా మారుతుంది . దళితుల పట్ల ప్రభుత్వ తీరును బహిర్గత పరుస్తుంది ఏఎస్ అధికారిని వర్షిని పై రాష్ట్ర ప్రభుత్వం చర్య తీసుకోకుంటే రాష్ట్రవ్యాప్తంగా అంబేద్కర్, దళిత బహుజన సంఘాలు, విద్యార్థి సంఘాలతో ఉద్యమాలు చేసి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తల్ల గంగారం, బామ్ సేఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుబాసి నరేందర్, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం గౌరవాధ్యక్షులు కొత్తపల్లి మల్లన్న, బివిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జివిఎం విటల్, ఎల్లారెడ్డి బాధ్యులు బాబ్యా తదితరులు పాల్గొన్నారు.

# మారుపాక గ్రామంలో నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమం



నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం, మారుపాక గ్రామంలో, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం యొక్క బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో జూన్ 3న రైతులతో రైతువేదిక కార్యాలయం వద్ద నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు వరి మరియు పెసర విత్తనాలు ఇవ్వడం జరిగింది. ఇట్టి విత్తనాలు యూనివర్సిటీ ద్వారా ధ్రువీకరించబడినవి మరియు నాణ్యమైన కల్తీ లేని విత్తనాలు. వీటితో రైతులు స్వయంగా విత్తనోత్పత్తి చేసుకోవచ్చు.అనంతరం రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తలతో మరియు అధికారులతో పంటకు సంబంధించిన విషయాలపై చర్చించి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. రైతులు ఈ కార్యక్రమంలో తెలుసుకున్న అంశాలను పాటిస్తామన్నారు.
ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, సిరిసిల్ల, వ్యవసాయ శాస్త్రవేత్తలు, పి.మాధవి ఏఎంసీ ఛైర్మెన్ ఆర్. రాజు,వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ ఏఎంసీ డైరెక్టర్ గణేష్ ,వ్యవసాయ డివిజనల్ అధికారి రామారావు జి.సాయికిరణ్ మండల వ్యవసాయాధికారి వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం డి.ఇనామిల్ డి. రాజు రైతులు మహిళలు పాల్గొన్నారు.



# శ్రీ భద్రకాళి అమ్మవారి దేవాలయం సందర్శించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధార్మిక సలహాదారు ఆర్. గోవిందా హరి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలో శ్రీ భద్రకాళీ దేవస్థానానికి నాలుగు వైపులా నిర్మాణం జరుగుచున్న మాడ వీధులతోపాటు నిర్మాణం జరుపవలసిన నాలుగు రాజగోపురాలకు భద్రకాళీ సాంగవేద ఆగమ సంస్కృత విద్యాలయం భవనానికి రేపు దేవాదాయ కొండా సురేఖ ఎం.ఎల్.ఏ నాయిని రాజేందర్ రెడ్డి , వరంగల్ పశ్చిమ నియోజక వర్గ శాసనసభ్యులు చేతుల మీదుగా శిలాన్యాసం జరుపబడుతుంది. ఈ సందర్భంగా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ ధార్మిక సలహాదారు ఆర్. గోవింద హరి ఆలయాన్ని సందర్శించారు. వీరి వెంట తెలంగాణా రాష్ట్ర ప్రధాన స్థపతి వల్లీనాయగం, తెలంగాణా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. దుర్గా ప్రసాద్ తదితరులున్నారు. ఆలయానికి విచ్చేసిన గోవిదం హరి కి ఆలయ సహాయ కమీషనర్ ఈఓ శ్రీమతి కె. శేషుభారతి, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ముందుగా వల్లభ గణపతిని దర్శించి అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ స్నపన మండపంలో శ్రీ గోవింద హరిగారికి ప్రధానార్చకుల ఆధ్వర్యవమున వేదపండితులు, అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలను బహూకరించి ప్రసాదములు అందజేశారు. తదుపరి వేదవిద్యాలయం, రాజగోపురాలు నిర్మాణం జరుపబడే స్థలాలు, వాటి వాస్తు తదితర అంశాలను పరిశీలించి కార్యనిర్వహణాధికారికి తగు సూచనలు జారీచేశారు.

# శుభకార్యంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి



వరంగల్ సిటీ నీలగిరి వార్త.
మంగళవారం నగరంలోని ప్రముఖ వ్యాపారవేత్త గుండ సతీష మంజుల మనవరాలు మాయ మొదటి బర్త్డే కార్యక్రమంలో పాల్గొన్న. గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి, చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి.

